# నిర్ణీత గడువులోగా సిఎంఆర్ రైస్ అందించాలి



16లో..

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ఖరీఫ్, రబీ పంట ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి నిర్ణీత గడువులోగా సిఎంఆర్ రైస్ అందించకపోతే చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చ రించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ రైస్‌మిల్లుల వారిగా సమీక్షించగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని నిర్ణీత వ్యవదిలోగా నిర్ధేశించినట్లు ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి రైస్‌గా మార్చి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు రోజువారిగా లక్ష్యాలను ఇస్తూ నివేదిక


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 12, జనవరి 2024 | 16 పేజీలు


## పార్లమెంట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీల...

# ఫోకస్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో తీన్‌మార్ మల్లన్న...?
- వరంగల్, మహబూబాబాద్ హస్తగతం కోసం అటు పొంగులేని ఇటు కొండా వ్యూహం..



వరంగల్ లోక్‌సభ ఇంచార్జిగా మంత్రి కొండా సురేఖ



వివరాలు 2లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఫిబ్రవరి మూడో వారంలో పార్ల మెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాను న్నదనే ఉహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్షంగా అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పార్లమెంట్‌లో గెలుపు గుర్రాల కోసం కసరత్తు మొదలు పెట్టాయి. వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కూడా జరుగనున్న నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీని దక్కించు కోవడం కోసం పార్టీలు వ్యూహాలు పన్ను తున్నాయి. గత పట్టభద్రుల ఎన్నికల్లో తీన్‌మార్ మల్లన్న, పల్లా రాజేశ్వర్‌రెడ్డిల మధ్య నువ్వా నేనా అనే విధంగా తీవ్రంగా పోటిబడ్డ విషయం తెలిసిందే. కాగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ స్థానానికి రాజీ నామా చేసి బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఇటీవలనే జరిగిన శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీకి పల్లా రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ తీన్‌మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ పక్షాన భరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాల సన్నాహక సమావేశాలకు తీన్‌మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ సీట్లపై కన్నేసిన ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎలాగైనా సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 12 లోక్ సభ స్థానాలకు పైగా గెలువాలని యోచిస్తుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సైతం పది స్థానాలపై ఫోకస్ పెట్టి విజయం సాధించాలనే సమాలోచన చేస్తుంది. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సైతం పది స్థానాలనైనా గెలువాలని పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌లో జోష్ నింపుతుంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ రెండు లోక్‌సభ స్థానాలు ఉండగా గతంలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఒక నియోజక వర్గం స్టేషన్‌ఘన్‌పూర్‌లో బిఆర్ఎస్ గెలుపొందింది. అదేవిధంగా మహబూ బాబాద్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో సైతం ఆరు నియోజకవర్గాల్లో

# ఎంపీ అభ్యర్థిగా బిక్షపతి నాయక్‌కు ఛాన్స్?



- మహబూబాబాద్ లోక్‌సభ స్థానంపై బీఆర్ఎస్ అధిష్టానం సూత్రప్రాయ నిర్ణయం!
- మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర
- స్థానిక నాయకులతో సత్సంబంధాలు ఉండడంతో సానుకూలం
- తెలంగాణ భవనంలో మహబూబాబాద్ లోక్‌సభపై గరువారం సమీక్ష
- నేతల నుంచి ఫీడ్ బ్యాక్

16 పేజీలో

*ప్రభాతవార్త, వరంగల్ :*

అసెంబ్లీ ఎన్నకల్లో ఘోర పరా జయాన్ని చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. సిట్టింగ్ మహబూ బాబాద్ పార్ల మెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు పకడ్బందీగా ప్రణా ళికలు రచిస్తోంది. ఈ మేరకు తెలంగాణ



8లో..

# మేడారం పనులు... పకడ్బందీగా ఉండాలి

- జిల్లా పేరు, ప్రతిష్టలు నిలబెట్టే విధంగా అధికారులు పనిచేయాలి
- జాతర నిర్వహణలో నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారుల పాత్రనే కీలకం

# ఏసీబీకి అడ్డంగా దొరికిన డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ ప్రశాంత్ సీనియర్ అసిస్టెంట్ అజార్



16 పేజీలో...

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ కలెక్టరేట్ డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో జరిగింది. కలెక్టరేట్‌లోని డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో గురువారం డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ ఎస్.ప్రశాంత్‌తోపాటు జూనియర్ అసిస్టెంట్ అజార్‌లు రూ.50వేలు లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు దొరికారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి... జనగామ పట్టనానికి చెందిన కాముని

# పార్లమెంట్, పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీల ఫోకస్

**మొదటి పేజీ తరువాయి :**


కాంగ్రెస్ పార్టీ విజయం సాధిం చింది. ఒక నియోజకవర్గం స్టేషన్ ఘన్ పూర్‌లో బిఆర్ఎస్ గెలుపొందింది. అదేవిధంగా మహబూబాబాద్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో సైతం ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా భద్రాచలం అసెంబ్లీ స్థానం బిఆర్ఎస్ ఖాతాలో చేరింది. ఈ సారి జరిగే లోక్ సభ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకొనుటకు హస్తం పార్టీ వ్యూహాలు రచిస్తుంది. వరంగల్ లోక్ సభ నియోజక వర్గానికి ఎన్నికల ఇంచార్జిగా మంత్రి కొండా సురేఖను నియమించగా మహబూబాబాద్ పార్లమెంట్ లోక్‌సభ స్థానంతో పాటు ఖమ్మం లోక్‌సభ స్థానానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఇంచార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. కాగా ఇటు వరంగల్ పార్లమెంట్ పట్టు సాధించడం కోసం కొండా దంపతులు దృష్టి సారించారు. అటు మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రంగంలోకి దిగారు. రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన హస్తం పార్టీకి లోక్‌సభ ఎన్నికలు అగ్నిపరీక్షే అని చెప్పవచ్చు. నిర్మాణాతమ్మకమైన ఓటు బ్యాంకు ఉన్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి హస్తం పార్టీ డీకొట్టి ఎక్కువ సీట్లను తమ ఖాతాలో వేసుకొన





శ్రీమతి సోనియాగాంధీకి గిఫ్ట్‌గా ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి టీం ముమ్మర కసరత్తు చేస్తున్నట్లు తెస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో నెల రోజులు పూర్తి చేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన నెల రోజులు పూర్తవ్వగా నెల రోజుల్లోనే ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అభయహస్తం అమలు కోసం ప్రజాపాలన ద్వారా గ్రామాల్లో, గ్రామ సభలు నిర్వహించి ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించిన విషయం విధితమే ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికి అమలవుతుండగా మరో నాలుగు గ్యారంటీల అమలు కోసం మరో 60 రోజుల్లో పూర్తి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై హరోసా వచ్చినట్లు చర్చ జరుగుతుంది. అటు పరిపాలనలో ఇటు మానిఫేస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో పరిపాలన ప్రజాస్వామిక పార దర్శకతకు ప్రాధాన్యతనిస్తూ వస్తుండటం విశేషం.





కాగా కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపడానికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి నామినేటెడ్ పదవులను సైతం భర్తీ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా అతి తక్కువ ఓటింగ్ శాతంతో అధికారాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ సైతం లోక్ సభ స్థానాలను గెలుచుకోవాలని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, హరీష్‌రావు, గులాభి అధినేత సీఎం కేసిఆర్ సూచనలతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో లోక్ సభ నియోజక వర్గాల వారిగా సమీక్షలు నిర్వహిస్తుండటం వరంగల్ లోక్‌సభ పరిధిలోని గులాభి శ్రేణులతో పార్లమెంట్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. అదే తరహాలో బిజెపి సైతం పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టి దూకుడు పెంచింది. పార్లమెంట్ మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం క్యాడర్‌తో సమావేశాలు నిర్వహిస్తుండటంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో రాజకీయం హీటెక్కింది.

# మార్కెట్ ఇస్తున్న రైతుబంధు రుణకాలపరిమితి పెంచాలి

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్

## రాష్ట్రకన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్

మిరప, పసుపు పంట రైతులు గోదాములో కోల్డు స్టోరేజీలో నిల్వ చేసిన సరుకు ఆధారంగా మార్కెటింగ్ శాఖ ఇచ్చే రైతుబంధు రుణానికి సంబంధించి రైతాంగం కొన్ని సమస్యలు ఎదుర్కొంటుంది. ధర పడిపోయినపుడు నిల్వ చేసుకున్న సరుకు పై పొందిన రుణాన్ని ఆరు నెలల కాల వ్యవధిలో తిరిగి చెల్లించాలనే నిబంధన ఉంది. రైతుల నిల్వ చేసుకున్న పంట ధరతో సంబంధం లేకుండా తీసుకున్న రుణం చెల్లించాలని ఉంటుంది. ఆరు నెలలకు మించి సరుకు నిల్వ ఉన్నట్లయితే రైతు



12 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. మిరప, పసుపు రైతులు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనవుతున్న కారణంగా రైతులు గోదాములు, కోల్డ్ స్టోరేజీలలోని తమ పంట రెన్యువల్ చేసుకోవాలన్నా, పూర్తిగా వాపసు తీసుకోవాలన్నా రైతులు సరుకు నిల్వ చేసినప్పటి కన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఆ భారం భరించలేక రైతులు రెన్యువల్ చేసుకోవడం లేదు, అలాగే పూర్తిగా రుణం చెల్లించలేక పోతున్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా ఆరు నెలలు మించి నిల్వ ఉండే పంటలపై వడ్డీ మాఫీ చేయాలి. పంటనిల్వ ఉంచే కాలవ్యవధి 12 నెలలకు పెంచాలని పంట ఎక్కువ మొత్తంలో నిల్వ చేసుకునే అవకాశం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ శాఖకు సంబంధించిన వ్యవసాయం, సహకార శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్‌రావు, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ జి.లక్ష్మీబాయిని కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతుసంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్, రైతు సంఘం గౌరవ సలహాదారు యాదగిరి చార్యులు, రైతులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి పథకాలు అందించాలన్నదే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

## - మాజీ మంత్రి గుండె విజయరామరావు

పరకాల, జనవరి 11, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులందరికి అందించాలన్నదే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని మాజీ మంత్రి గుండె విజయరామరావు తెలిపారు. గురువారం పరకాల మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరకాల బ్రాంచ్ మేనేజర్ జి.రమేష్ పరకాల మున్సిపల్ కమీషనర్ టి.శేషాంజన్‌స్వామి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే అకుంఠిత దీక్షతో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే వీటిని చాలా మంది వినియోగించుకొని లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఉజవల పతకంలో బాగంగా రేషన్ కార్డు కలిగి ఉండి గ్యాస్ లేనివారికి ఉచితంగా గ్యాస్ సిలెండర్, పొయ్యి పొంద వచ్చని, ఇదే కాకుండా 700 రూపా యలకు గ్యాస్ సిలిండర్ అంజేస్తారని వివరించారు. ఇళ్లలేని వారికి ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని,



కేంద్ర ప్రభుత్వం 2లక్షలు అంద జేస్తారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో ఆసుపత్రులలో ఐదు లక్షల వరకు చికిత్స చేయిం చుకోవచ్చని సూచించారు. అంతకు ముందు కేంద్ర ప్రభు త్వం అందజేస్తున్న పతకాలను అయినా శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, కాచం గురుప్రసాద్, బిజెపి నాయకులు కందగట్ల సత్యనారాయణ, దేవునూరి మేఘనాథ్, ఆర్‌పి.జయంత్‌లాల్, మార్త బిక్షపతి, బెజ్జంకి పూర్ణచారి, పిట్ట వీరస్వామి, సిరంగి సతీష్, పాలకుర్తి తిరుపతి, ప్రతాప్, స్థానిక ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మారక క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త

అమరవీరుల స్మారక క్రీడోత్స వాలను విజయవంతం చేయాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంలో నేడు, రేపు, ఎల్లుండి అనగా 12, 13, 14వ తేదిల్లో కబడ్డీ ముగ్గుల పోటీలు, వ్యాసరచన, పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలు మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత ఈ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బాదిత కుటుంబానికి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు, గురువారం పరామర్శించారు. గ్రామ శివారు రామ్‌సింగ్ తండాకు చెందిన భూక్య సాలమ్మ అనే వృద్దురాలు మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, తూటి రమేష్‌లు మృతదేహంపై పూలమాల వేసి విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, రవి, వీరునాయక్, స్వామి, వీరు, నర్సయ్య, కొమ్మాలు, శివ, ఖయాజ్, రఫి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధిగ్రస్తులందరూ పరీక్షలు చేయించుకోవాలి

కేసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త



టిబి వ్యాధిగ్రస్తులందరూ తెమడ పరీక్షలు చేయించుకోవాలని, దాని నివారణకు పిహెచ్‌సిల ద్వారా మందులు తీసుకొని వాడుకోవాలని జిల్లా వైద్యాధికారి అంబరీష కోరారు. కేసముద్రం పిహెచ్‌సి ప్రాంగణంలో ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మండలంలోని టిబి వ్యాధిగ్రస్తులందరికీ ఈ సందర్భంగా పౌష్టికాహారానికి అవసరమైన పప్పులు, నూనెలు, పల్లీలు, మీల్‌మేకర్‌లు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మురళీధర్, డాక్టర్ నంబికిషోర్, శ్రవణ్, శివరాం, శ్రీకాంత్, సిహెచ్‌ఓ కృష్ణార్జునరావు, ఎస్‌యుఓ శ్రీనివాస్, రాజు, రామకృష్ణ, ఫాహిముద్దీన్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

ఐనవోలు,జనవరి11,ప్రభాతవార్త



మండలంలోని పున్నేలు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ సమక్షంలో గురువారం విద్యార్థినీలకు ముందస్తుగా సం క్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలుగా పుల్లూరి శాన్వి, ఎండి సదాపు. కాసు జోష్నా, జిల్లా రామ్ చరణ్ నిలవగా వారిని ప్రధానోపాధ్యాయులు పంమేశ్వర్ అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, యాకయ్య, ఇందిరా, స్వప్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల ముగ్గుల పోటీలు

గంగారం, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని రేపల్లెవాడ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జెజ్జరి మేఘన, మెంతిని అక్షిత, మొల్కం భవానిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామి జాతర ఏర్పాట్లను పరశీలించిన సిఐ



చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త
మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయ ప్రాంతాన్ని నెక్కొండ సిఐ హతీరామ్ గురువారం సందర్శించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 14, 15, 16వ తేదిల్లో జాతర జరుగనుంది. ఇందుకు ఏర్పాట్లు, బందోబస్తు తదితర వాటిని పరిశీలించేందుకు సిఐ గ్రామానికి చేరుకున్నారు. గుట్టపై వద్ద ఉన్న ఆలయం వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జాతరను విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్‌తో జాతర ఏర్పాట్లు నిర్వాహణపై చర్చించారు. వీరి వెంట నెక్కొండ ఎస్ఐ జానిపాషా, స్థానికులు కుసుమ కుమార్, సాగర్ తదితరులు ఉన్నారు.

# డ్రైవర్ క్లీనర్స్‌యూనియన్ ఆధ్వర్యంలో రాస్తారోకో



చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టం అమలును వ్యతిరేకిస్తూ వరంగల్ జిల్లా యూనియన్ మేరకు మండల కేంద్రంలోని నెక్కొండ- నర్సంపేట ప్రధాన రహదారిపై సిద్దార్థ గురుకుల పాఠశాల బస్సులను నడుపుతున్న డ్రైవర్స్, క్లీనర్లు ధర్నా, రాస్తారోకో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 304 ఎ ను వెంటనే రద్దు చేయాలని బస్సులు నడిపేటప్పుడు యాక్సిడెంట్‌లు జరిగితే డ్రైవర్స్‌కు 10 సంవత్సరాల జరిమానా, జైలు శిక్షా రూ. 7లక్షల జరిమానాను విధిస్తూ ప్రభుత్వం నిర్ణయించటంను విరమించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్క రాజు, ప్రధాన కార్యదర్శి కనుగుల వేణు, టేకుల స్వామి, రమేష్, ప్రశాంత్, అనిల్, స్వామి, వీరేందర్, మల్లయ్య, బాడావత్ రమేష్, రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదు

నెక్కొండ, జనవరి 11, ప్రభాతవార్త
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని యూత్ కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు సింగం ప్రశాంత్ అన్నారు. గురువారం నెక్కొండ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ మాట్లాడుతూ దళితబంధు, లబ్ధిదారుల గురించి గత ప్రభుత్వం కేవలం జిరాక్స్ కాగితాలు పట్టుకొని దళితులను మోసం చేస్తూ ఓట్లు వేయించుకోవాలని చూసిన బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు బుద్ది చెప్పినప్పటికి వారి తీరు మారడం లేదని, ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కాక ముందే బందు పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తున్న ఇలాంటి నాయకులు తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాపీర్ట నాయకులు ఈదునూరి దిలీప్, రామారావు, రాము, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అద్యక్షులు బిర్రు కమలహాసన్, ఆరూరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వంగడాలతో వ్యవసాయం సాగుచేస్తే అధిక దిగబుడులు



దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త
రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ ఏడిఏ సుజాత, సీనియర్ ప్రొఫేసర్, డాక్టర్ ఎస్.జె.రహెమాన్, హర్టికల్చర్ డిప్యూటి డైరెక్టర్ సీఎన్‌వి మధుసూధన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం రైతు సౌడారపు రామ్మూర్తి, మిరప తోటను పరిశీలించారు. అనంతరం మిరప తోటల్లో నల్ల తామెర, పురుగులు, తెగులు ఆశించిన క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు. రైతు విత్తనాలు విత్తే ముందు విత్తనశుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు దరిచేరవన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేవిధంగా చేయాలన్నారు. రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సారంగం, శంకర్, జ్యోతి, దయాకర్, రైతులు, రాజ్‌కుమార్, కొలిపాక సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు ఆవిష్కరించిన సిఐ



నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త
డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలలను బొజ్జతారకం ట్రస్ట్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో టౌన్ సిఐ రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత విద్యార్థులు తప్పుతోవపట్టకుండా మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలిసన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. ముఖ్యంగా భారత రాజ్యాంగ విలువలు, అంబేద్కర్ త్యాగాల నేటి యువకులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకుఒని ఉన్నత శిఖరాలను ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా హైదరాబాదన లత రాజాఫౌండేషన్ ముద్రించిన విలువైన అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను స్వచ్ఛందంగా పంపిణి చేస్తున్న జన్ను సాంబయ్యను అభినందిస్తు మరిన్ని విలువైన పుస్తకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, టౌన్ ఎస్ఐ రవికుమార్, ఎస్ఐ రాజయ్య, పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణి



గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త
మండలంలోని మట్టెవాడ గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాల నేపథ్యంలో మట్టెవాడ, కొంగరగిద్ద కబడ్డీ క్రీడాకారులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ కిట్స్ అందజేసారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మూతి భద్రి మాట్లాడుతూ యువకులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. క్రీడల పట్ల ఉత్సాహం ఉన్న పాఠశాల విద్యార్థులను కూడా తమ సంస్థ ప్రోత్సహిస్తుందన్నారు. అదేవిధంగా ఈనెల 20 నుండి పాఠశాల విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో చదువు, పరీక్ష ప్రణాళికలపై మోటివేషన్ క్లాసులు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కబడ్డీ కిట్స్ అందజేసారు. కార్యక్రమంలో మూతి పాపారావు, రమేష్, వాసం ఆనంద్, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, బిజ్జ నాగయ్య, పిఇటిలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కాల్‌నాయక్‌తండాలో ఉచిత వైద్యశిబిరం



చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త
మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో శశిమల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంఒల గురువారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యురాలు సిందూర రెడ్డి ఆధ్వర్యంలో పలువురిని పరీక్షించి వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. కాగా గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత- వీరన్ననాయక్ వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కారోబార్, సిబ్బంది వీరు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి



దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో గురువారం మా సంకల్పం వికసిత భారత్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంజన్ దన్‌యోజన, పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు, బ్యాంకులో ఖాతాలు పొంది సురక్ష యోజన పీఎం జీవన జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలం పైడయ్య, డాక్టర్ భరత్‌కుమార్, బిపిఎం కృష్ణారెడ్డి, అంన్‌వాడీ సూపర్‌వైజర్ జయరాణి, పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం కోమల, ప్రణయ్, సురేష్, పూర్ణచందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణి




చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవా్త
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్, మధురవాణిలు గురువారం మండల కేంద్రంలో పంపిణి చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వాహన సౌకర్యం లేకుండా పాఠశాలలకు రావడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. సైకిళ్లు పంపిణి చేసిన చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆకుల కీర్తికుమార్, హిమబిందు, అవోక్‌గౌడ్, కందిక శిల్ప, ముదురుకోళ్ల సంపత్, అనిల్‌కుమార్, అరుణ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, సూరయ్య, భాస్కర్‌రెడ్డి సుభద్రలు ఉన్నారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రభారీ ఆఫీసర్ దీక్షిత్**

**మల్హర్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ప్రభారీ ఆఫీసర్ దీక్షిత్ అన్నారు. మండలంలోని కొయ్యూర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మహాలక్ష్మీ, చేయూత పథకం, మై భాగో స్త్రీ శక్తి పథకం, ఆయుష్మాన్ భారత్, అటల్ పెన్షన్ యోజనలాంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ రంగసంస్థల ద్వారా ప్రజలకు ప్రయోజనాలను కల్పించే ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈపథకాలపై అవగాహన కల్పించడానికి గ్రామాల్లో ప్రొజెక్టర్లను ఏర్పాటు చేసి ప్రభుత్వం చేపట్టే పథకాలు, సౌకర్యాలను వివరిస్తున్నట్లు తెలిపారు. అలాగే డ్రోన్‌తో పంట పొలాలకు పురుగు మందుల పిచికారీ, బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. పోస్టల్‌శాఖ, వైద్య సదుపాయాలు, విద్యపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈకార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపిపి



చింతలపల్లి మలహర్ రావు, ఎంపిడిఓ నరసింహ మూర్తి, తాసీల్దార్ శ్రీనివాస్, యంపిఓ విక్రమ్ కుమార్, సర్పంచ్ సిద్ది లింగమూర్తి, ఉపసర్పంచ్ మమత, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మిత్ర టీం లీడర్ అనిల్, ఐకెపి ఏపిఎం కమల, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైద్యం, పోస్టల్ గ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలు ఫరిఢవిల్లాలి

**-కేంబ్రిడ్జిలో అలరించిన సంక్రాంతి సంబరాలు**

**-చూపరులను అకట్టుకున్న ముందస్తు సంక్రాంతి వేడుకలు**



**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త**

సంస్కృతి సాంప్రదాయాలు ఫరిఢవిల్లేలా ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించు కోవడం జరుగుతుందని ఏ1 కేంబ్రిడ్జి పాఠశాల యాజమాన్యం గురువారం తెలిపింది. ఈమేరకు పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించుకున్నారు. విద్యార్థినీలు రంగురంగుల ముగ్గులు వేసి అలరించారు. విద్యార్థులు గాలిప టాలతో కేరింతలు కొడుతూ ఆనంతోత్సాహంలో మునిగితేలారు. సంక్రాంతి పండుగ విశిష్టతను వివరిస్తూ ఆచరించాల్సిన నియమాలను క్లుప్తంగా పాఠశాల యాజమాన్యం వివరించారు. అదేవిధంగా సంబరాలతో పాటు విద్యార్థులు తమ ఉన్నతికై నిర్విరామంగా జయించాలన్నారు. పాఠశాల యాజమాన్యంతో పాటు బోధన, భోధనేతర సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## షాదిముబారక్ చెక్కుల పంపిణీ



**కాళేశ్వరం(మహాదేవపూర్), జనవరి 11, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాయలంలో గురువారం ఎంపిపి బి.రాణిబాయి -రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణ -శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాలుగు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీరాజయ్యతో పాటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ముందస్తు సంక్రాంతి పండుగ

**-శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్ వాలా శశీధర్ రావు**



**మల్హర్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పిరిధిలో గల బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి పండుగ సంద ర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణ పండగ శోభను సంతరించుకుంది. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాల శశీధర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, రాజకుమారి, తులసి, అస్మ, లావణ్య, దివ్య, రుచిత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు ఏనుగు చేగువేరా ఎంపిక



**మహాముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాముత్తారంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఏనుగు చేగువేరా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అత్యంత ప్రతిభకనబరిచి ఈనెల 16నుండి 18వరకు జనగామలో జర గబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని వ్యా యామ ఉపాధ్యాయురాలు జి.విజయలక్ష్మీ తెలిపారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి మౌలానా, ఉపాధ్యాయ బృదం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని చేగువేరాను అభినందించారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**మహాముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త**

పిఆర్‌టియు మహాముత్తారం మండలశాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు టిఎస్ నూతన క్యాలెండర్‌ను తహశీల్దార్ శ్రీనివాస్, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, మండల నోడల్ అధికారి సజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి రామ్‌సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జయమధూకర్ రావు, రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, మండల అసోసియేట్ అధ్యక్షులు అజ్మీరా రవీందర్, దేవ్‌సింగ్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.






## నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ ఎంక్వాయిరీ చేపించాలి


**-జన ఆరోగ్య సమితి సమావేశంలో తీర్మాణం**



**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త**

గత వైద్యుడు చేసి రూ.12,25000ల నిధుల దుర్వినియోగం విషయంలో విజిలెన్స్ విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జన ఆరోగ్య సమితి సమావేశంలో గురువారం తీర్మాణం చేశారు. కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు తీపించుటకు, మొక్కలు పెంచుటకు, ల్యాబ్‌లో రియేజన్స్ కొనుగోలుకు, బయోమెడికల్ ఫిట్స్ నిర్మాణానికి, రోగులు కూర్చోవడానికి కుర్చీలు కొనుగోలుకు, స్టేషనరీ ఐటమ్స్ కొనుగోలుకు తీర్మాణించడం జరిగింది. ఈసమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, మెడికల్ ఆఫీసర్ మౌనిక, యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీణా, అరుణ, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి, నస్తూర్‌పల్లి సర్పంచ్ శేఖర్, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఫర్జానా భేగం, సిహెచ్ఓ నిర్మల, యుడిసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శలో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త**

భోగిమంటలు, ముత్యాల ముగ్గులు, పతంగుల జోరు, హరిదాసుల కీర్త నలు, బసు వన్నల ఆటలు, పచ్చని తోరణాలు, విద్యా ర్థుల ఆనందో త్సాహల నడుమ మండలకేంద్రంలోని ఆదర్శ విద్యా సంస్థలో గురువారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్నాంటాయి. ఈసందర్భంగా విద్యార్థినీలకు, మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు నిర్వహించిన కైట్ ఫెస్ట్(పతంగుల పోటీలు) ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేయడంతో పాటు భోగి మంటల చుట్టూ ఆడిపాడారు. అనంతరం సంక్రాంతి పండుగ ఆవిశ్యకతను తెలియజేసేలా వివిధ వేశాధరణాల్లో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మహాముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడులో ఉన్నటువంటొఇ మోడల్ స్కూల్‌లో 2024-2025విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 100సీట్లకు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆలోతు రాజు గురువారం ప్రకటనలో పేర్కోన్నారు. విద్యా ర్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్ష ఫీజుగా జనరల్ విద్యార్థులకు రూ.200/-, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పిహెచ్‌సీ, ఈడబ్ల్యూస్ విద్యార్థులకు రూ.125/- ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలన్నారు. ప్రవేశాలకు నేటి నుండి ఫిబ్రవరి 22వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరములకు 9705510100, 9849512699నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:
మండలంలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గడికొప్పుల శాంతమ్మ, చల్లూరి వరమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగ్గెళ్లపల్లి రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదాల పార్టీ అని ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, మృతుల కుటుంబానికి నావంతుగా తల 50 కిలోల బియ్యం బ్యాగులను అందజేసినట్లు తంగళ్ళపల్లి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఎల్తూరి రత్నాకర్, కేశవాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు ఈనుగాల శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థినిలకు సైకిల్ పంపిణీ



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్రిన్సిపాల్ సునీతరాణి చేతుల మీదుగా గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆర్థిక సహాయంతో కొత్తకొండ హై స్కూల్ 10 మంది విద్యార్థులకు సైకిల్ పంపిణీ జరిగిందని, విద్యార్థులు సైకిల్‌పై సురక్షితంగా ప్రయాణం చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుడా స్కూల్‌కు రావాలని సమయపాలన పాటించాలని, సూచించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీధర్, సుందర్, సునీల్, సర్దార్, కృష్ణమూర్తి, ప్రసాద్, రాణి, ఉమాదేవి, మల్లేశం, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగవల్లి ఉత్సవం



పర్వతగిరి, జనవరి 11, ప్రభాతవార్త
సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రంగవల్లి, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు, సృజనాత్మక, ప్రతిభను పెంచడానికి ప్రతి సంవత్సరం వివిధ రకాలైన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. తదనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్, డైరెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు బహుమతులు మెమెంటో అందజేసి అభినందించారు.

## మహిళా డైరీ సందర్శించిన నాబార్డ్ అధికారులు



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ మహిళా డైరీని నాబార్డ్ అధికారులు సందర్శించారు. గురువారం డిఐడిఎఫ్ ప్రాజెక్ట్‌ను నాబార్డ్ అధికారి శ్రీనాథ్ సిజిఎం ఆధ్వర్యంలో నాబార్డ్ అధికారులు బృందం సందర్శించారని, డైరీ పాల సేకరణ జరిగే విధానం డైరీ ఉత్పత్తులు పాలు నెయ్యి వివిధ ఉత్పత్తులు వాటి ద్వారా పొందే ఆదాయం సంఘ సభ్యులకు అభివృద్ధి వివిధ అంశాలపై చర్చించబడింది అని డైరీ మేనేజర్ వారపాటి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, నాబార్డ్ అధికారులైన మహాదేవరెడ్డి, శ్వేతా సింగ్, రవి, తుంగ చంద్రశేఖర్, గౌరీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర స్థలాన్ని పరిశీలించిన ఆర్టీసీ డిఎం



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్సవాల జాతరకు పార్టీ బస్సుల స్థలాన్ని డిఎం శ్రీకాంత్ పరిశీలించారు. గురువారం వీరభద్రుని దర్శించుకున్న అనంతరం జాతరకు విచ్చేయున్న ఆశేష భక్త జనాన్ని తరలించేందుకు ఆర్టీసీ బస్సులు హుజురాబాద్ హుస్నాబాద్ హనుమకొండ వరంగల్ డిపోల నుండి వచ్చే బస్సులకు ప్రత్యేక స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇంచార్జ్ ఉప్పల భద్రయ్య, రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్లు, దూడలు ఎల్లా గౌడ్, కొత్తపేట గ్రామ సర్పంచ్ దూడల ప్రమీల, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యార్థులకు గాయాలు



ప్రభాతవార్త ఎల్కతుర్తి:
మండల కేంద్రంలో మోడల్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు పాఠశాలలో వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాలలో సమావేశంలో ముగించిన అనంతరం బైక్‌పై ఇద్దరు స్నేహితులు వస్తున్న క్రమంలో బైక్ స్కిడ్ అయి పదవ తరగతి సంబంధించిన ఇద్దరు విద్యార్థులు బైకుతోనే కింద పడిపోగా బైకు భాగాలు విడి అయ్యాయి. దీనితో నడిపే విద్యార్థికి రెండు వేలు కోల్పోగా, అతని మిత్రునికి స్వల్ప గాయాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. క్షతగాత్రులను 108 ద్వారా హాస్పిటల్ తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.




## కేయూ బీఎస్ఎఫ్ అధ్యక్షులుగా శివకుమార్



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :
బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి కళ్లెపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బహుజన మహనీయుల ఆలోచన విధానాన్ని విశ్వవిద్యాలయంలో మరింత ముందుకు తీసుకపోవడంకోసం విశ్వవిద్యాలయంలో నెలకొన్న అనేక సమస్యలపై న్యాయబద్దమైన పోరాటం కొనసాగించాలని తెలియచేశారు. అనంతరం విశ్వవిద్యాలయ బీఎస్ఎఫ్ అధ్యక్షుడిగా శివకుమార్ కమ్మర్‌పల్లిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రొంపల్లి నర్సింహ, ఉపాధ్యక్షులుగా తాండ్ర శ్రీహిత, బుల్లె అజిత్‌కుమార్, కార్యదర్శిగా జుమిడి నవీన్, కోశాదికారిగా నాంపల్లి వినోద్, చిట్టెంపల్లి రఘుకుమార్, కార్యవర్గ సభ్యులుగా జంగం ప్రశాంత్, మల్లాని అనూష, శీలం విశాల్‌గౌడ్, బానోతు భూపతి, అలకుంట్ల రామ్‌చరణ్, నవ్యా, విష్ణు లను నియమించారు.

## ఆర్ట్స్ కళాశాలలో రంగోళి పోటీలు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :
సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్డాఆరు. అనంతరం పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందచేయ బడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, డాక్టర్ శ్రీదేవి, డా.చందులాల్, డా.శ్రీనివాస్, డా. ఉషారాని, డా.వినీతరెడ్డి, డా.నహీదా పర్వీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 18నుంచి బీపీఈడీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్షలను ఈనెల 18నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు 18, 20, 22, 24తేదీలలో మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు జరుగుతాయని మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
ముల్కనూర్ ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు కోరడమైనది ప్రిన్సిపాల్ బండి కుమార్ తెలియజేశారు. గురువారం ప్రకటనలో తెలియజేసిన వివరాల ప్రకారం 2024-2025 విద్యాసంవత్సరానికి 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశం కోరే విద్యార్థులకు ఈనెల 12 నుండి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల స్వీకరించబడునని తెలియజేస్తూ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడునని ప్రవేశపరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్‌లో అప్లై చేయాలని అప్లై చేసిన పత్రాన్ని మోడల్ స్కూల్‌లో అందజేయాలని కోరారు. ఆరవ తరగతిలో వంద సీట్లు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను ప్రేవశపరీక్ష హాజరై ఉత్తీర్ణులైన విద్యార్థుల ద్వారా భర్తీ చేస్తామని తెలిపారు.

# మేడారంలో ముమ్మరంగా సాగుతున్న పనుల జాతర

**-ముమ్మరంగా అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులు**
**-జంపన్నవాగులో ప్రారంభం అయిన నల్లాల పనులు**
**-ముమ్మరంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు**

మేడారం, ప్రభాతవార్త ::
మహాజాతరకు ముందస్తుగానే భక్తులు వస్తుంన్నందున వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడంలో ఆయా శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ముఖ్యంగా ట్రాన్స్ కో అధికారులు విద్యుత్ పనులను ముమ్మరం చేయ గా చివరి దశకు వచ్చాయి. అంతర్గతంగా చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి. ఐటిడిఏ క్యాంపు కార్యాలయం వెనుక పంచాయతీరాజ్ శాఖ అధికారులు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు రెండు రోజులుగా సాగుతున్నాయి. అంతేకాకుండా ఆర్టీసీ వై.జంక్షన్ నుండి ఊరిలోకి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. శివరాంసాగర్ చెరువు సమీ పంలో కల్వర్టు నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రారంభించారు. రెడ్డిగూడెంలోని తాత్కాలిక రోడ్డు పనులను చేపట్టారు. జంపన్నవాగులో భక్తుల సౌకర్యం కోసం స్నానాలు చేసేందుకు నీటి పారుదల శాఖ అధికారులు జంపన్నవాగు మెట్లపైన నల్లాల ఏర్పాటు పనులను ముమ్మరం చేశారు. అదేవిధంగా గద్దెల చుట్టుపక్కల ప్రాంతం, ఐటిడిఏ క్యాంపు ఆఫీసు ఆవరణం, జంపన్నవాగు పరిసరాలు, చిలకలగుట్ట రోడ్డు, మున్నాగు ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు



చేస్తున్నారు. రెండు రోజులలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి గద్దెల సమీపంలోని కళ్యాణమండపం భవనంలో తాత్కాలిక ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య తెలిపారు. గతంలో కంటే ఈ సారి జాతరకు మెరుగైన వైద్యం అందించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, మలేరియా సూపర్‌వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరపై ఆదివాసీ సంఘాలతో పీవో సమీక్ష

ఏటూర్‌నాగారం, జనవరి 11, ప్రభాతవార్త:
ఫిబ్రవరిలో జరగనున్న మేడారం జాతరపై ఆదివాసీ సంఘాలతో గురువారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో పివో అంకిత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘం నాయకులు మాట్లాడుతూ జాతర పనుల అభివృద్ధిలో గిరిజనులను భాగస్వా మ్యులను చేయాలని, మద్యం అమ్మకాలు, కొబ్బరికాయలు, బెల్లం దుకాణాలను ఆదివాసీలకు కేటాయించాలని, గిరిజనేతరులకు ఎలాంటివి కేటాయించవద్దని వారు పీవోను కోరారు. ఎక్సైజ్ శాఖ ఏ4 మద్యం షాపు ఓల్డర్ లతో సమానంగా ప్రభుత్వం ఆమోదించిన ధరల ప్రకారం ఆదివాసీ సంఘాలకు మద్యం సరఫరా చేయాలని, ఎక్సైజ్ శాఖ జాతరలో మద్యం అమ్మకాలకు వారం రోజుల సమయంమే అనుమతిస్తుందని ఈ కారణంగా వ్యాపార్యంలో తక్కువ ఆదాయం వ స్తుందని, కనీసం 15 రోజుల పాటు మద్యం అమ్మకాలకు అ నుమతి ఇవ్వాలని అ భ్యర్థించారు. జాతరలో



బయట మద్యం అమ్మకాలు జరగకుండా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. మేడారం ట్రస్టు బోర్డు కమిటీ ఏర్పాటులో గిరిజనేతర అభ్యర్థలను అనుమతించవద్దని, గిరిజన అభ్యర్థులను మాత్రమే ఎ ంపిక చేయాలని కోరారు. ప్రతి జాతరకు గిరిజన సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు ఇలవేల్పుల సమ్మేళనం నిర్వహించడం అ త్యంత ముఖ్య విషయమని ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. జాతర సమయంలో దుకాణాల ఏర్పాటుకు స్థానిక గిరిజనుల పంటలను నష్టపోతున్నారని, గిరిజన రైతులకు నష్ట పరిహారం మంజూరు చేయాలని కోరారు. గద్దెల వద్దకు అమ్మవారిని తీసుకొచ్చే సమయంలో ఆదివాసీ పోలీస్ అ ధికారులు మాత్రమే రోప్ పార్టీని నియమించాలని కోరారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని, ఐటిడిఏ ద్వారా కాకుండా ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఐటిడిఏద్వారా మేడారం జాతరలో పాల్గొనే ఆదివాసీ సంఘాలకు అవసరమైన గ్రీన్ టీషర్ట్‌లను ఐటిడిఏ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపివో వసంతరావు, ఏవి టివిఆర్ దామోదర్ స్వామి, ఏఎస్ఓ రాజ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, సిద్దబోయిన జగ్గారావు, ఆలం కిషోర్, పొడెం బాబు, రత్నం, దాట్ల నాగేశ్వరావు,పొడెం కృష్ణప్రసాద్;, కొప్పుల రవి,మైపతి అరుణ్ కుమార్, లక్ష్మణరావు, సుభద్ర, సుధాకర్ , పబ్బాక శ్రావణ్, సమ్మారావు, సుమన్, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మట్టి పాత్రలలో వంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు

**రుచులు వెదజల్లుతున్న ప్రజాపతి పల్లె రుచులు**
**ములుగు జిల్లాలో కుండ బిర్యాణితో ప్రజారోగ్యం**
**ప్రజలు మట్టి పాత్రలను వినియోగించుకోవాలి**
**ప్రజాపతి పల్లె రుచుల హోటల్ యజమాని,శాలివాహన సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు ఆశాడపు దేవేందర్**

ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :
మట్టి పాత్రలలో వంటలు చేసుకొని భుజించడం ఆరోగ్యానికి ఎంతో మేలని ప్రజాపతి పల్లె రుచులు హోటల్ యజమాని, శాలివాహన సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు, బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వెంకటాపూర్ మాజీ ఎంపీపీ ఆశాడపు దేవేందర్ కోమల అన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఆధునాతన పోకడలతో పాత కాలం నాటి విషయాలు మరిచి పోయి, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆయన తెలి పారు. స్టీలు పాత్రలు, ఇను పవస్తువులు, అల్యూ మినియం పాత్రల వినియోగం ఎక్కువై ఓదని దీనితో ప్రజలు అనా రోగ్యం తో బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలను మట్టి పాత్రల్లో వంట చేసుకోవాలని గత ఐదు సంవత్సరాల నుండి ములుగు కుండల తయారీ కేంద్రం ఏర్పాటు చేసి, పల్లె రుచుల పేరుతో హోటల్ నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు ఆశాడపు దేవేందర్ వివరించారు.



రిఫ్రిజిరేటర్లలో చల్లటి నీటికి అలవాటు పడి త్రాగి ప్రజలు శ్వాసకోస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. వాతవరణంలో గది ఉష్ణోగ్రత వద్ద నీటిని త్రాగాలని వేసవి కాలంలో మట్టి కూజలు, రంజన్‌లలో నీటిని నిలువ చేసుకొని త్రాగితే ఆరోగ్యానికి మంచిదని ఆయన తెలిపారు. ప్రజలు మట్టి పాత్రలలో వంట చేసుకోవడం అలవాటు చేసుకోవాలని ఆశాడపు దేవేందర్ కోరారు.

## బరిగలపల్లి పాఠశాలలో ముగ్గుల పోటీలు

**ఉపాధ్యాయులను అభినందించిన సర్పంచ్**

ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :
ములుగు మండలంలోని బరిగలానిపల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో గురువారం



స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ లత నర్సింగరావు మాట్లాడుతూ విద్యా బోధనతో పాటు విద్యార్థులకు సహ పాఠ్యాంశాలలో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మంద రాజు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరీష, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రాజేశ్వర్‌రావు పల్లెలో ప్రభుత్వ పాఠశాల పున: ప్రారంభానికి చర్యలు

**ప్రభుత్వ పాఠశాల ప్రారంభానికి సహకరించాలి**
**ములుగు జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్శం రాజు**



వెంకటాపూర్, జనవరి 11, ప్రభాతవార్త :
ప్రతీ గ్రామ పంచాయతీలో ఒక పాఠశాల ఉండాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు ములుగు జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్శం రాజు నేతృత్వంలో వెంకటాపూర్ మండలంలోని రాజేశ్వర్‌రావు పల్లె గ్రామాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రమారవీందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ టీచర్, గ్రామ యువకులతో మాట్లాడి గ్రామంలోని పాఠశాల పున: ప్రారంభం కోసం సహకరించాలని అర్శం రాజు కోరారు. పాఠశాల ప్రారంభం గురించి విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని, పాఠశాలను ప్రారంభించి పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ యాసం విక్రం రాజ్, వెంకటాపురం మండల ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, సీఆర్పీ గుగులోతు దేవేందర్, గ్రామ సర్పంచ్ రమ రవీందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు



ఏటూర్‌నాగారం, జనవరి 11, ప్రభాతవార్త:
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ నియోజకవర్గ సన్నాహక సమావేశం గురువారం హైదరాబాదులోని తెలం గాణ భవన్‌లో నిర్వహించగా, ఈ సమావేశానికి ములుగు జిల్లా బీఆర్ఎస్‌నాయకులు హాజరైయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధి కారంలోకి రావడానికి 420 హామీలను ప్రకటించిందని, ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించలేదని , కొద్ది పాటి మెజార్టీ తేడాతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకుపోవడంలో కొంత అలసత్వం ప్రదర్శించారని, గత అనుభావాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని కేటీఆర్ సూచించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో ములుగు జిల్లా జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మనర్సింహారావు, అజ్మీర ధరమ్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి పిఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, కాకులమర్రి ప్రదీప్‌రావు, మాజి మండల అధ్యక్షులు కూనూరు మహేష్‌గౌడ్, కాళ్ల రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి సంక్రాంతి కానుకగా..
# ఆడ బిడ్డలకు చీరల పంపిణీ

నాసిరెడ్డి సాంబశివరెడ్డి

మంగపేట జనవరి11, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పేదింటి ఆడబిడ్డలకు నేటి నుండి ఉచితంగా చీరలు అందించనున్నట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సంబశివరెడ్డి అన్నారు. గురువారం మంగపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఈచీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ యువజన కాంగ్రెస్ నాయకులు ధనసరి సూర్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరవుతున్నారని తెలిపారు. పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు అ౦దరికీ సంక్రాంతి కానుకగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని సాంబశివరెడ్డి తెలిపారు. ఇప్పటికే గ్రామంలోని మహిళలు అందరికీ చీరలకు సంబంధించిన కూపన్లు అందించడం జరిగిందని నిరుపేద మహిళలు ఈఅవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమానికి మమజాల కాంగ్రెస్ అధ్యక్షు రాలు రేగా కళ్యాణి, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, నిర్మల హాజరవుతు న్నారన్నారు.

## తొలిమెట్టు ఉన్నతి లక్ష్యలు సాధించాలి

-జిల్లా విద్యాశాఖ క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

కన్నాయిగూడెం ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం, బుట్టాయిగూడెం, ప్రాథమిక పాఠశాల, గుర్రెవుల, ముప్పనపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించి తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలో ప్రతి వారంలో ఐదు రోజులు బోధన, తరువాత ఆరవ రోజు విధిగా వారాంతపు పరీక్ష నిర్వహించాలని, అదేవిధంగా నెలవారీ పరీక్షలు నిర్వహించి ఫలితాలు నమోదు చేయాలని అన్నారు. ప్రతి తరగతికి గ్రంథాలయ పీరియడ్ ఏర్పాటు చేయాలని, అభ్యసన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, స్లిప్ టెస్ట్‌లు నిర్వహించాలని చెప్పారు. వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తాడ్వాయి, ప్రభాతవార్త:



గురువారం తాడ్వాయి మండల నూతన ఎస్ఐగా శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి వారికి శాలువాతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పుల్లి సంపత్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి.ముజఫర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, స్థానిక సర్పంచ్ ఇర్ప సునిల్ దొర, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు తాండాల శ్రీను, బెజ్జూరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తున్న అంకిత్ రాష్ట్ర స్థాయి క్రీడాకారునికి సన్మానం



ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలో స్టేట్ రన్నింగ్ 100 మీటర్లు, 300 మీటర్లు పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన పెగడపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముసలి అనిల్ కుమారుడు అంకిత్ ను ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేవ రాష్ట్ర అధ్యక్షులు వజ్జరాజు, ములుగు మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, కన్నాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు దండు అశోక్, పొట్లాపూర్ గ్రామ యూత్ అధ్యక్షులు రాకేశ్ రెడ్డి, పంచోత్కుల పల్లి గ్రామకమిటీ అధ్యక్షులు కాడపాక కుమారస్వామి, అల్లం రాకేష్, ఫిషరీస్ జిల్లా అధ్యక్షులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

తాడ్వాయి ప్రభాతవార్త:



గురువారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఒబన్న 208వ జయంతిని ములుగు జిల్లా బీసీ భవన్‌లో జరిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మణ్, వడ్డెర సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తురక వీరబాబు, వడ్డెర సంఘం ములుగు జేఏసీ కన్వీనర్ గండికోట వెంకటస్వామి, ములుగు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట్ల రమేష్ పాల్గొన్నారు. అనంతరం వీరబాబు మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లను గుర్తించి స్వాతంత్ర సమరయోధుడు అయిన వడ్డే ఒవన్న జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో అది .కారి కంగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన స్వత౦త్ర సమర యోధు డైన వడ్డే ఒబన్న జయంతిని ప్రభు త్వమే చేయడం సంతోషకరంగా భావిస్తున్నామన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసిన బాదం

ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని జెఎన్ఎం స్టేడియం లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వెళ్తున్న ములుగు జిల్లా కబడ్డీ క్రీడాకారులకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ గురువారం టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోటీలకు వెళ్లే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ జనార్థన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో ఎరువుల షాపును తనిఖీ చేసిన డీఏఓ

ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :



ములుగు జిల్లా మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఆగ్రోస్ ఎరువుల షాపు, పీఏసీఎస్ ఇంచర్జ ఎరువుల షాపును జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపు నిర్వాహకులు విధితా రైతుల కొనుగోలు చేసిన మందులు, ఎరువులు కొనుగోలు చేస్తే విధిగా బిల్లులు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే రైతులు తప్పకుండా నాటువేసే సమయంలో సూక్ష్మ పోషకాలైన బోరాక్స్, పొటాష్, జింక్ ఎరువులు వాడాలని సూచించారు. ఈ తనిఖీలో డీఏఓ గౌస్ హైదర్ తో పాటు మండల వ్యవసాయాధికారి సంతోష్ పాల్గొన్నారు.

## దళితబంధు విడుదల చేయాలి

కేసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త

అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని కేసముద్రం మండలానికి చెందిన దళితబంధు లబ్ధిదారులు డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సిహెచ్ బాబుకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మండ లంలోని పలువురు దళితులను దళితబంధు ఆర్థికసాయం కొరకు జిల్లా కలెక్టర్ ఎంపిక చేసారని, అయితే అప్పుడు ఎన్నికల కోడ్ కారణంగా దానిని అమలు చేయడాన్ని నిలిపివేసారని, ఇప్పుడు ఎంపికైన అభ్యర్థు లందరికీ దళితబంధు అందజేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మహేందర్, కృష్ణమూర్తి, ఏలియా, మహేష్, ప్రవీణ్, శ్రీకాంత్, సుధాకర్, వీరన్న, సురేష్, శ్రీనివాస్, విద్యాసాగర్‌పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా రూ.1,74,930 ఆదాయం

పరకాల, జనవరి 11, ప్రభాతవార్త

పరకాల ఎక్సైజ్‌శాఖ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 18 ద్విచక్ర వాహనాలకు గురువారం బహిరంగ వేలం పాటలు నిర్వహించగా 1,74,930 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ జగన్నాథరావు తెలిపారు. ఈ వేలం పాటలో ఎక్సైజ్ ఎస్ఐ పద్మ సిబ్బంది, లక్ష్మణచారి సమ్మయ్య, సత్తయ్య, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కమ్మపల్లి పాఠశాలలో విద్యార్థుల ముగ్గుల సందడి

నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సెలవులు ప్రకటించిన సందర్భంగా గురువారం విద్యార్థులు రకరకాలుగా ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగకు చిహ్నాలు, పల్లెల్లోని వివిధ వృత్తులను తెలియజేసేవిధంగా రంగవల్లులు వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మెచ్ఎం.సర్దార్, ఉపాధ్యాయులు లక్ష్మపతి, వసంతరాణిలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల నమోదును 12వారాల్లో చేయాలి

**-జిల్లా వైద్యాధికారి అంబరీష**

*మహబూబాబాద్,జనవరి11,ప్రభాతవార్త*

జిల్లాలో గర్భిణీస్త్రీలను 12వారాల్లో నమోదు చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష తెలిపారు. గురువారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీస్త్రీలను మొదటి రెండు చెకప్‌లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో, మూడు, నాలుగు చెకప్‌లు ఏరియా ఆసుపత్రిలో చేయించాలన్నారు. అక్కడ గైనకాలజిస్ట్ వైద్యులు కూడా ఉంటారని అసరమైతే స్కానింగ్‌కూడా చేయడం జరుగుతుందన్నారు. ఎనీమియా కేసులను గుర్తించి ఐఎఫ్ఏ టాబ్లెట్‌లు పంపిణీ చేయాలన్నారు. అసంక్రమిత వ్యాదులు బిపి, షుగర్,



క్యాన్సర్, 30సంవత్సరాలలోపు వారందరిని స్క్రీనింగ్ చేయాలని, ఫాలో అప్ కేసులు కూడా ఆన్‌లైన్ చేయాలన్నారు. క్షయవాద్యి గురించి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్నచో తెమడ టెస్ట్ చేయాలని వ్యాదిని త్వరగా గుర్తించి మందులు అందించాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలందరికి టీకాలు ఇప్పిం చాలని, పిహెచ్‌సి పరి సరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. చికెన్‌గున్యా, మలే రియా, ఫైలేరియా వ్యాదులు సంక్ర మించకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని, మహబూ బాబాద్ జిల్లాను జాతీయ కార్యక్రమంలో ముంద ంజలో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వో మురళీధర్, ప్రొగ్రామ్ ఆఫిసర్‌లు డాక్టర్ నాగేశ్వర్‌రావు, విజయ్‌కుమార్, శ్రావణ్ కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ కృష్ణార్జున రావు, డిపిఎంఓ రవీందర్‌రావు, డిపిహెచ్ఎన్ ఓ మంగమ్మ, కెవి రాజు, డిపిఓ రుక్మద్దిన్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనులు పకడ్బందీగా ఉండాలి

**-జాతర నిర్వహణను 8 జోన్‌లు 42 సెక్టార్‌లుగా విభజన**

**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి**

**-జాతర సమయం సమీపిస్తున్నందున జనవరి చివరి వారంలో పూర్తి చేయాలి**

*మేడారం, ప్రభాతవార్త :*

*మొదటి పేజి తరువాయి :*



మేడారం పనులు పకడ్బందీగా ఉండాలని జాతర సమయం దగ్గర పడుతున్నందున భక్తుల రద్దీ పెరిగిందని ఐటిడిఏ పీవో అంకిత్ అన్నారు. మేడారంలోని అతిథి గృహంలో ఆయా శాఖ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా చూడాలన్నారు. జాతర సమీపిస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. శాఖల వారీగా చేపట్టిన పనులను ఏ మేరకు ప్రగతిలోకి వచ్చాయో తెలపాలన్నారు. ఆర్ అండ్ బీ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు శానిటేషన్ అధికారులు, ట్రాన్స్‌కో అధి కారులు, పారిశుద్ధ్య పనుల అధికారులు చేపట్టిన పనుల వివరాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా పనుల విషయంలో ఎప్పటికప్పుడు నివేదిక తయారు చేసి సమీక్ష దృష్టికి తెలుపతామని అన్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పనిచేస్తూ భక్తులకు సౌకర్యంగా ఉండేటట్లు పనులు చేస్తున్నామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చిన్న చిన్న లోటుపాట్లు తప్ప పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. ట్రాన్స్ డీఈ మాట్లాడుతూ .. కరెంటు మరమ్మత్తు పనులను పూర్తి దశలోకి చేరుకున్నామని, 24 గంటలు సేవలందిస్తున్నారని సూచించారు. అదేవిధంగా రోడ్ల పనులను మాత్రం రెండు రోజులుగా సాగుతున్నాయని పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమీక్ష దృష్టికి తెచ్చారు. ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వెనుక రోడ్డు నిర్మాణం, ఆర్టీసీ వై.జంక్షన్ నుండి ఊరిలోకి పనులు చేపట్టామని అన్నారు. డీపీవో వెంకయ్య మాట్లాడుతూ .. పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నారని, విధులు నిర్వహించేందుకు కింది స్థాయి సిబ్బందిని నియమించామని, కూలీలను కూడా చెత్త తొలగించేందుకు ఏర్పాట్లు చేయగా పనిచేస్తున్నారని అన్నారు. విధించిన గడువు లోపలే పనులు పూర్తి చేస్తారని అన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ .. ముఖ్యంగా జాతరలో భక్తులకు కావాల్సి నవని త్రాగునీరు, పారిశుద్ధ్య పనులు, రోడ్ల సౌకర్యాలు, జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు చేయాలని అన్నారు. జనవరి చివరి వారంలో పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. జాతర పరిసరాలను 8 జోన్‌లుగా, 45 సెక్టార్‌లుగా విభజన చేసినట్లు తెలిపారు. ఇందుకోసం నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని ఆదేశించారు. ఎవరికి అప్పజెప్పిన బాధ్యతలను వారి శాఖల వారీగా పనిచేస్తూ శనివారం నిర్వహించే సమీక్షా సమావేశానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఆలెం అప్పయ్య, డీపీవో వెంకయ్య, పీఆర్ అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు, ట్రాన్స్ కో డీఈ పులుసం నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎండోమెంట్ ఈవో రాజేందర్, వివిధ గ్రామపంచాయతీల నుండి పంచాయతీ కార్యదర్శులు, దేవాదాయ శాఖ సిబ్బంది, తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎంపీగా డా.బి.నిరంజన్‌కు పార్టీ ఇన్‌చార్జిలు సానుకూలం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :*





వ్యవస్థాపక బీఆర్ఎస్ విద్యార్థి, కేయూ అధ్యాపక నాయకుడు మేధావి డా.బి.నిరంజన్ బీఆర్ఎస్ వరంగల్ ఎంపీగా పోటీచేసే అవకాశం ఇచ్చి తనను పెద్దమనసుతో ఆశీర్వదించాలని కోరుతూ తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్‌లోని పలువురు ముఖ్యనాయకులను కలిసారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియంశ్రీహరి, పశ్చిమ, తూర్పు పార్టీ ఇన్ చార్జిలు మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, నరేం దర్, వర్ధన్నపేట ఇన్‌చార్జి ఆరూరి రమేష్, భూపాలపల్లి ఇన్‌చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ భవన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులను కలిసి వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తిచే శారన్నారు.



వారందరూ కూడా బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమం చేస్తున్న మీకు వరంగల్ ఎంపీ టికెట్ రావాలని కోరుకుంటున్నామని, మా మద్దతు మీకు ఉంటుందని సానుకూలంగా స్పందించారన్నారు.

# ఉద్యోగులను విధుల నుంచి తొలగింపు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :*

గురువారం కొన్ని పత్రికల్లో రూ.2500 ఇస్తేనే సర్టిఫికెట్ అనే వార్త వచ్చిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ అధికారులు తీవ్రంగా పరిగణించి సంబంధిత ఉద్యోగులను విధులనుంచి తొలగించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.ఎం.తిరుమలదేవి ఒక సంయుక్త ప్రకటనలో గురువారం తెలిపారు. అదేవిధంగా రెగ్యులర్ విద్యార్థులు పరీక్షల మెమోలు నేరుగా కళాశాలల నుంచి తీసుకోవాలని, రీవాల్యువేషన్ బెనిఫిట్ పొందిన విద్యార్థులునేరుగా పరీక్షల విభాగంలో స్వయంగా వచ్చి తీసుకోవాలని, ఇతరులకు ఇవ్వడం జరగదని వారు స్పష్టంచేశారు.

## ఎమ్మెల్సీ ఓటు కొరకు
# నమోదు చేసుకోవాలి

*మహబూబాబాద్,జనవరి11,ప్రభాతవార్త*

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ల తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కోరారు. గురువారం ఐడిఓసిలో అఖిలపక్ష నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ షెడ్యుల్ రానున్నందున ముందస్తుగా 1-11-2023నాటికి మూడుసంవత్సరాల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నవారే అర్హులుగా పెర్కొన్నారు. అర్హులైన ఓటర్లు ఫారం-18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఓటుహక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా ధరఖాస్తులు అందించే వారు ఈ నెల 20శనివారం, 21ఆదివారం తేదీలలో ఆయా పోలింగ్ కేంద్రాలపరిధిలో బిఎల్‌ఓలు ధరఖాస్తులు స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు జాబితా ఫిబ్రవరి 21న ముద్రణ చేపడుతామని 24వ తేదీన ప్రచురిస్తామన్నారు. ఫిబ్రవరి 24నుండి మార్చి14వరకు అభ్యంతరాలు అందించవచ్చన్నారు. సవరించిన జాబితాను మార్చి 29న సిద్ధం చేస్తామని ఏప్రిల్4న పూర్తి జాబితాను విడుదల చేస్తామన్నారు. అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు అత్యధిక ఓటుహక్కు నమోదుకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అఖిలపక్ష నాయకులు రాజమౌళి, శ్రీనివాస్, సురేష్‌నాయుడు, ఉపేందర్, ఎల్ది మల్లయ్య, రామచందర్‌రావు, వంకాయలపాటి రామారావు, విజయసారధి, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార వికాస శిక్షణ కార్యక్రాన్ని ప్రారంభించిన
# విశ్రాంత డీఎస్పి దామెర నర్సయ్య

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ జిల్లా మడికొండలో గురువారం రోజు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్య పురి, ఒరుగల్లు వినియోగ దారుల రక్షణ సమితి గోపాల పురం హనుమకొండ జిల్లా పక్షాన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమము ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన శిక్షన కార్యక్రమంలో విద్యార్థులకు శిక్షణను అందించామన్నారు. సంస్కారవంతమైన విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి. శిక్షణ కార్యక్రమమునకు సంస్థ అధ్యక్షులు విశ్రాంత డీఎస్పి ముఖ్య అతిథిగా విచ్చేసి తల్లిదండ్రులు ఆశయ సాధనకు అనుగుణంగా గురువులు బోధించే విద్యతో ఉన్నత ఆశయాల సాధనకు కష్టపడి చదవాలని అప్పుడే మీరు ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి ఎదగగలరని తల్లి దండ్రులు గురువులు ఇచ్చిన బోధనలతో మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకొని భవిష్యత్తులో మీరు భాగస్వాములు కాగరని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు విష్ణుప్రియ, ఉపాధ్యాయులు సంస్థ కార్యవర్గ సభ్యులు గోకారపు రాజేందర్, యుగేందర్ పాల్గొన్నారు.

# బ్రాండి షాపు యజామానుల నిర్లక్ష్యం

**-ఫుడ్‌లో ఈగలు, దోమలు**

**-పర్మినేంట్ రూములో అన్ని అసౌకర్యాలే**

**-ఆరోపిస్తున్నా, మద్యం ప్రీయులు**

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో రెండు వైన్ షాపులు ఉండగా ఏ ఒక్క షాపులో పరిశుభ్రత లేదని అలాగే ఫుడ్‌లో ఈగాలు, దోమలకు కూడా ప్రయి చేసి మద్యం తాగే వారికి అందిస్తున్నారని వారు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్మినెట్ రూములో మూత్ర శాలలు లెట్రిన్ శాలలు పరిశుభ్రత లోపించిందని అలాగే ఫుడ్‌లో కూడా సరైన పద్ధతి లేదని ఈగలతో కూడిన ఫుడ్ అందిస్తు న్నారని, సెక్షన్ అధి కారులకు బ్రాందీ షాపు అధికారులపై కూడా వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని మందు ప్రియులు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమ శిక్షణతో పని చేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ డివిజన్ పార్టీ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్, పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో రాభోయే పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, రాభోయే లోక్ సభ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. అంతకు ముందు మాజీ ప్రధాని స్వర్గీయ



లాల్ బహదూర్ శాస్త్రీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం హన్మకొండ జిల్లాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకో వాలని, ద్వారా కొత్త ఓటర్‌గా ఆన్‌లైన్‌లో, ఆఫ్ లైన్‌లో సంబంధిత తహసీల్దార్ ఆఫీసులో నమోదు చేసుకోవాలి. 1 నవంబర్ 23 నాటికి మూ డు సంవత్సరాల ముందు లోపు డిగ్రీ డిప్లమా, తత్సమాన అర్హత కలిగిన పట్టభద్రులు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబ య్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహ్మ మ్మద్ అజీజ్‌ఖాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్యయాదవ్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పన కిషన్, మాజీ కార్పొరేటర్లు ఎ.నాగరాజు, తాడిశెట్టి మిర్జా అజీజ్‌ఉల్లాఖాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ డా.శ్రావణ్, ఎస్.సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ డా.పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్ పులి అనిల్, గుంటి స్వప్న, బండారి జనార్దన్, పులి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

పిల్లల చదువులతో పాటు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ సెయింట్ జోసఫ్ స్కూల్ వార్షిక సమావేశంలో స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేంద ర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ విద్యా ర్థులు తల్లిదండ్రులు క్రమశిక్షణను నేర్పాలని అన్నారు. తల్లిదండ్రులు వారికి కేవలం చదువు లకే కాకుండా క్రీడా రంగాల్లో ప్రోత్స హించాలని, వారి భవిష్యత్తును వారినే ఎంచు కునేలా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు తల్లి దండ్రులను గౌరవించాలని రేపు మిమ్ము లను వారు గౌరవిస్తారని అన్నారు. గెలుపు ఓటములు ఒకే విధంగా చూడాలని, ఈనాటి ఓటమి రేపటి విజయానికి నందిగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, టిపిసిసి ఎస్‌సి డిపార్ట్‌మెంట్



కోఆర్డినేటర్ ఎంపి ఆనంద్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, నాయకులు ముప్పిడి శ్రావణ్, గుత్తికొండ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

**నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో**
**జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు**
**ఉత్సాహంగా పాల్గొన్న కళాశాల విద్యార్థులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

రోడ్డు భద్రత అవగాహనపై నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ కళాశాలల్లో నేడు వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై యువతకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో భాగంగా ట్రాఫిక్ సిబ్బందితో శిక్షణ నిర్వహించడంతో పాటు సందేహాలను నివృత్తి చేపట్టారు. ఈనెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న నేషనల్ యూత్ వీక్‌లో భాగంగా రహదారి భద్రత అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా లక్నేపల్లిలోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), ఉర్సుగుట్టలోని తాళ్ల పద్మావతి ఫార్మసి కాలేజీల్లో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ విధానంగా కాకుండా సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు రోడ్డు భద్రతలో గురించి యువతకు భాగస్వామ్యం కల్పించడంలో భాగంగా దేశవ్యాప్తంగా యూత్‌వీక్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పై రెండూ కళాశాలల్లో ట్రాఫిక్ అధికారులు, సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత నియమాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహనతో పాటుగా లైసెన్స్ పొందడం వంటివి రవాణా మరియు ట్రాఫిక్ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది వివరించారు. రోడ్డు భద్రత



నియమాలను పాటించకపోవడం వల్ల ప్రతిఏటా దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించి ప్రమాదాలు నివారించాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన వారికి టీషర్టులు, క్యాప్‌లు పంపిణీ చేశారు. శిక్షణ పొందిన మై భారత్ వాలంటీర్లు ట్రాఫిక్ సిబ్బందికి సహకరిస్తూ వాలంటీర్లుగా సేవలు అందించనున్నారు. తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ టి.మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ టి.వరుణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ జూపల్లి వెంకటేశ్వరరావు, ఎంవిఐ వరంగల్ కె.రవీందర్, ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న, నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి అన్వేష్ చింతల, ఎన్‌సిసి అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, బాలజీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ వి.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.హరిహరన్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి.నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

కృష్ణవేణి ప్రతిభ పాఠశాలలో మామునూరు బ్రాంచ్ వారు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ప్రతిభ పాఠశాల 4వ పటాలం మామునూరు క్యాంపులో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులు, ఆట,పాటలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైస్



చైర్మన్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి సంబ రాలు, భోగి మంటలు, కనుమ, మన భార తీయ, సంస్కృతి సాంప్రదాయాల గురించి పండు గల విశిష్టతను విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బి.సత్యనారాయణ, ఉపాధ్యా యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## హడావుడిగా ప్రారంభోత్సవం..!

**వినియోగంలోకి రాని తహశీల్దార్ కార్యాలయం**

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం కోసం నూతనంగా నిర్మించిన కార్యాలయ భవనం ప్రారంభోత్సవం అయినా కరెంట్ సప్లై లేక ఇంకా వినియోగంలోకి



రాలేదు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు హడావుడిగా ప్రారం బోత్సవం చేయడం జరిగింది.అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యాలయాన్ని రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు అప్పగి స్తున్నట్లు చెప్పారు.కాని అందులో కరెంట్ సప్లై లేక కార్యాలయం వినియో గించడం లేదు.నూతనంగా నిర్మించిన కార్యాలయంలో పనులు అసం పూర్తిగా ఉన్నా కేవలం ఎన్నికల కోసమే ప్రారంభోత్సవం చేసినట్లుగా పలువురు అభిప్రాయ పడుతున్నారు.నడికూడ మండలంగా ఏర్పాటు అయిన తర్వాత మండల కార్యాల యాలను మండల కేంద్రంలో ఉన్న భవనాల్లో తాత్కా లికంగా ఏర్పాటు చేశారు. మండల ఏర్పడి 5 సంవత్సరాలు అవుతున్నా గత ప్రభుత్వంలో గత పాలకులు నిదులు తీసుకు వచ్చి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కట్టలేక పోయారని మండల ప్రజల నుండి పలు విమర్శలు వినప డుతున్నాయి.ఇప్పటికైనా కొత్త ప్రభుత్వంలో పరకాల ఎమ్మెల్యే పట్టించుకొని మండలంలో నూతన తహశీల్దార్ కార్యా లయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని,అలాగే మండలం లోని మిగతా ఆఫీసులపై కూడా దృష్టి పెట్టాలని అధికారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

**చాలీ చాలనీ చిన్న గదిలో వెటర్నరీ ఆస్పత్రి**

మండలం ఏర్పడిన తర్వాత తహశీల్దార్ కార్యాలయం కోసం వెటర్నరీ ఆస్పత్రికి నిర్మించిన భవనాన్ని వాడుకోవడం జరుగుతుంది.ప్రస్తుతం వెటర్నరీ ఆస్పత్రిని రైతు వేదికలో చాలీ చాలనీ ఒక చిన్న గదిలో అడ్జెస్ట్ చేశారు.చిన్న గదిలో ఇబ్బందులు పడుతున్నట్లుగా పశువైద్యాధికారి బాలక్రిష్ణ తెలిపారు.త్వరగా తహశీల్దార్ కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి వెటర్నరీ ఆస్పత్రిని మాకు అప్పగించాలని ఆయన కోరారు.

## నిబంధన మేరకు భవన అనుమతులు జారీ

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**
**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**బల్డింగ్ కమిటీ అనుమతుల కోసం క్షేత్రస్థాయి పరిశీలన**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



గ్రేటర్ వరంగల్ మహానగర పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టేవారు బిల్డింగ్ కమిటీలో సమర్పించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు ఉంటేనే భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తామని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బడా భవనాల అనుమతుల మంజూరు ప్రక్రియలో భాగంగా గురువారం నగరంలోని మడికొండ, నందిహిల్స్, రాంకి, జులైవాడ, జక్కులొద్ది ప్రాంతాల్లో పర్యటించి నిర్మించిన భవనాలకు అక్యుపేషన్ నిమిత్తం పరిశీ లించారు. ముఖ్యంగా టీఎస్‌బి పాస్ నిబంధనల మేరకు భవన నిర్మా ణాలు చేపట్టాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కమి షనర్ సూచించారు. కమిషనర్ వెంట టిపిఓటి సుష్మ, ఎండి.బషీర్, పట్టణ ప్రణాళిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# సర్పంచ్‌గా కొనసాగాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ

- రాజకీయ కక్షతోనే తనపై అక్రమ కేసు
- మండల అభివృద్ధికి శాయశక్తులా కృషి
- పోకల శివకుమార్ గుప్తా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*


జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన పోకల శివకుమార్ గుప్తాను సర్పంచ్‌గా కొనసాగాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసినట్లు శివకుమార్ గుప్తా తెలిపారు. గురువారం పోకల శివకుమార్ గుప్తా ప్రభాతవార్త తో మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా రెండుసంవత్సరాలుగా చెరువుకట్ట దూరంగా ఉన్న దృష్ట్యా మహిళలకు ఇబ్బందులు ఏర్పడుతాయనే సందర్భంగా వాటర్ ట్యాంక్ కింద రంధ్రం తీసి బతుకమ్మ



ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇది ప్రజాప్రయోజనాల దృష్ట్యా చేయగా తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును బనాయించి అధికారులు తప్పుదోవ పట్టించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈవిషయమై తన సర్పంచ్ పదవిని సస్పెండ్‌చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. కాగా, ఈ సస్పెన్షన్‌పట్ల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేస్తూ సర్పంచ్‌గా కొనసాగించాలని ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మండల, జిల్లా, జాతీయస్థాయి అవార్డులు పొందిన తనపై బీఆర్ఎస్ పార్టీ నాయకుడినైనందున రాజకీయ కక్షతో తనపై అక్రమ కేసు బనాయించారని తెలిపారు. అభివృద్ధే సంక్షేమంగా పనిచేస్తు జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఉన్న తనపై అక్రమ కేసు బనాయించడం దారుణమన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ కూడా తాను రఘునాథపల్లి మండల అభివృద్ధికి కృషిచేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు తాను శాయశక్తులా కృషిచేస్తానని శివకుమార్ గుప్తా తెలిపారు. హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుల కాపీని డీపీవోకు అందచేసినట్లు ఆయన తెలిపారు.

## గోగికర్ చందుని అభినందించిన జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, జనవరి 11 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన గోగికర్ రామచంద్రం కుమారుడు చందు ఇటీవల జనగామ జిల్లాకేంద్రంలో మినీస్టేడియంలో జరిగిన 19వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెట్ మీట్ అండర్ 16గేమ్స్ డిసెంబరు 14రోజున 4కేజీ షాట్‌పుట్‌లో ఎంపిక కాగా, గుజరాత్ రాష్ట్రంలో ఫిబ్రవరి 12నుంచి 19వరకు జరిగే జాతీయ స్థాయిలో రాష్ట్రం తరుపున ఆడనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటీసీ, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర యువనాయకులు గుడి వంశీధర్‌రెడ్డి అభినందించి రవాణా ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయంగా అందచేశారు. అనంతరం చందును శాలువాతో సత్కరించారు.

## సోమన్న ఆలయానికి రూ.6.84లక్షల ఆదాయం

*పాలకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అభిషేకం, వాహనపూజ సామాగ్రి సప్లయ్ చేసేందుకు షెడ్యూల్ అమ్మకం ద్వారా రూ.6.60లక్షలు, ఇతర వేలం షెడ్యూల్ అమ్మకం ద్వారా రూ.24వేలు మొత్తం ఆదాయం రూ.6.84లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆలయంలోని కల్యాణ మండపంలో సీల్డ్ టెండర్ ద్రా నిర్వహించారు. ఈ ద్రాలో 66మంది షెడ్యూల్ కొనుగోలు చేయగా దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.మహేంద్ర కుమార్ ద్రా తీయగా పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కూటికంటి నరేష్‌గౌడ్ టెండర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, షెడ్యూల్ కొనుగోలుదారులు పాల్గొన్నారు.

## యశ్వంతాపూర్‌లోని గోడౌన్స్ తనిఖీచేసిన కలెక్టర్

*జనగామ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త :*



జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోడౌన్స్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని, గోడౌన్‌లో భద్రపరుచుటకు అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై గోడౌన్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజారాణి, డిఎం సివిల్‌సప్లయ్ ప్రసాద్, సంబంధిత విభాగాల సిబ్బంది రైస్‌మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

*తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని బొత్తలపర్రె, జాల్‌బాయ్‌తండా గ్రామాల్లో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంను (ఎపీజీవీబి) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తరిగొప్పుల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా శాఖ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక స్థితిగతులను పెంపొందించుటకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విధానాలను అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను ఐఈసీ వ్యాన్ స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కెవైసీ కేవలం ఉజ్వల సమృద్ధి యోజన పథకం ద్వారా లబ్ది పొందిన గ్యాస్ వినియోగదారులు మాత్రమే చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు, బ్యాంకు అధికారులు, వైద్యాధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

*తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :*



మండలపరిధి మరియాపురం గ్రామంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. శుక్రవారం నుంచి పాఠశాలకు సెలవులు కావడంతో ముందస్తుగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు అందమైన ముగ్గులువేసి రంగులతో అలంకరించారు. అనంతరం భోగి మంటలు, చిన్నారులకు భోగిపండ్లు హరిదాసులు, పాల పొంగు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు పాఠశాలలోని విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను వివరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, భార్గవి, మంజుల, జ్యోతి, కరుణాకర్, రామలీల, గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ కుటుంబానికి సహాయం

*పాలకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త :*



మండలకేంద్రం ఇటీవల కొడకండ్ల గ్రామానికిచెందిన పేద దివ్యాంగుడు అనంతోజు రవి తండ్రి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి చేయూతగా తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి టీఆర్డీఎస్ నియోజకవర్గ కమిటీ సాయం చేసింది. ఆసంఘం లక్ష్మయ్య కుటుంబాన్ని కలిసి పరామర్శించి 50కేజీల బియ్యం అందచేశారు. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని సంఘం సభ్యులు కోరారు. టీఆర్డీఎస్ జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మంద ఎల్లయ్య, నియోజక వర్గం అధ్యక్షుడు షీల అంజయ్య, జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న, నియోజకవర్గం నాయకులు మాలోతు శంకర్, షైక్ మౌలాభి, బానోతు సోమన్న, కొమ్ము మంజుల, మత్తరజిత, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

*బచ్చన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త :*

మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన ముచ్చన్నపల్లి ఇజ్రాయిల్ కుమారుడు దేవదానం అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సకోసం అడ్మిట్ కావడంతో ఆపరేషన్ అవసరం నిమిత్తం ఎల్ఓసీ కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకపోగా ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఎల్ఓసీ కింద రూ.1లక్ష మంజూరు చేయించి అందచేశారు. ఈసందర్భంగా ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులు పల్లారాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, మండల యూత్ అధ్యక్షులు వద్దేపల్లి ఉపేందర్‌రెడ్డి, ఐటీఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, నాయకులు జంగిడి సిద్దులు, బొమ్మెన సందీప్, బొడిగం గోవర్ధన్‌రెడ్డి, గుర్రాల అనిల్‌రెడ్డి, గంగపురం నందం పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్‌లో సంక్రాంతి సంబురాలు..

*గణపురం, జనవరి 11, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు సంక్రాంతి సెలవులను ప్రకటించగ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు రంగవల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడారు. తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని రైతులు పంటలు బాగా పండించి చేతికి వచ్చిన తరుణంలో అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకు ఉద్యోగులు ఐక్యంగా నిలువాలి

**-పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి**



**చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త**

సిపిఎస్ విధానాన్ని రద్దు అయ్యేంత వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరు ఐక్యంగా ఉండాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌దరెడ్డి అన్నారు. టిఎస్‌సిపిఎస్ఇను చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక, సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. చెన్నారావుపేట ఉన్నత పాఠశాల స్కూల్ అసిసెటంట్ పి.రవి అమీనాబాద్ మాడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ జీ.శేఖర్‌లు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు కోసం తాము అండగా ఉంటామన్నారు. ఓపి ఎస్ విధానం ప్రతి ఉద్యోగి హక్కు అన్నారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా అన్ని శాఖల ప్రభుత్వ సిబ్బంది ఉద్యోగులకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. గతంలో కూడా సీపీఎస్ రద్దు కోసం ఎన్నో శాంతియుత ఉద్యమాలు చేశారన్నారు. ఇలానే పాత పెన్షన్ విధానం అమలు అయ్యేంత వరకు ఇదే విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ సరళ, హెచ్ఎంలు పాపమ్మ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోనబోయిన రవిచంద్ర, నర్సంపేట మండల శాఖ అధ్యక్షులు శ్యాంప్రసాద్, చెన్నారావుపేట మండల శాఖ అధ్యక్షులు బానోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామి, కోశాధికారి వంగ సంతోష్, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, పిఆర్‌టియు, డిటిఎఫ్ మండల బాధ్యులు పూజారి సురేందర్, ఆంగోతు భద్రయ్య, యాకయ్య, శీలం మల్లయ్య, నాగేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త**



ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి అవగాహన కలిగి ఉండాలని డ్యాప్కో డిపిఎం స్వప్న మాధురి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం బస్టాండు కూడలిలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి డ్యాప్కో సహాయ సహకారంతో ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రక్షణ లేని సెక్స్ కలుషితమైన రక్తమార్పిడి కలుషితమైన సూదులు, సరంజీలు వాడటం వల్ల ఈ వ్యాధి సంక్రమించడంతో పాటు తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భం దాల్చినప్పుడు పుట్టబోయే బిడ్డకు సైతం ఈ మహమ్మారి వస్తుందని సూచించారు. హెచ్ఐవి అంటు వ్యాధి కాదని నాలుగు రకాల వల్ల వచ్చే అంటిచుకునే వ్యాధి అని ఆమె పేర్కొన్నారు. సుఃఖవ్యాదులు ఉన్న వాళ్లకు హెచ్ఐవి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఈ వ్యాదులు ఉన్నవాళ్లు తప్పనిసరి వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని ఆమె కోరారు. తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దల్చితే పుట్టబోయే బిడ్డను కాపాడుకోవడానికి ఎమిరేషన్ అనే మందు ద్వారా ఆ బిడ్డను కాపాడవచ్చని ఆమె తెలిపారు. గర్భం దాల్చిన ప్రతి తల్లి తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ వ్యాధి గ్రస్తులను హింసించకుండా వీరిపై ప్రేమ ఆప్యాయత చూపిస్తే వారు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం కళాకారులు, పాటల ద్వారా, నాటికల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా హెచ్ఐవి నివారణకు సంబంధించి, వ్యాది వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జికెఆర్ డిఆర్‌పి జ్యోతి, సంబంధిత లింక్ వర్కర్లు వీరన్న, లింగన్న, కవిత కళాకారులు పోలెపాక సందీప్, ఏ.కర్ణాకర్, కే.శంకర్, రజిని, వెన్నెల పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులకు పోస్టెన్స్ రక్త పరీక్షలు నిర్వహించారు.

# టీఎన్జీవోస్ నెక్కొండ యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నెక్కొండ, జనవరి 11, ప్రభాతవార్త**

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ ఆదేశానుసారము నెక్కొండ తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం, తాలూకా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి పాలకుర్తి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నెక్కొండ యూనిట్‌లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరి సమ్మతితో తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్యాంసుందర్, కార్యదర్శిగా కృష్ణమీనన్‌రావు, కోశాధికారిగా మహేందర్, ఉపాధ్యక్షులుగా రాజు, యాకస్వామి, యాకుబ్, వనమ్మ, జాయింట్ సెక్రటరీలు మంజుల, రవిచంద్రరెడ్డి, విజయ, శ్వేత, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మొగిలి, సుభాష్, పబ్లిసిటీ సెక్రటరీలుగా రాజ్‌కుమార్,పాషా, కార్యవర్గ సభ్యులుగా సంజీవ, రెహమాన్, ఆనంద్, భాస్కర్ శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమనాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, పంచాయతీ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘు, సదానందం, జిల్లా బాధ్యులు రజిత, రాజేష్‌కుమార్, స్వామి, సత్యనారాయణ, అజయ్, ఐసిడిఎస్ ఫోరం అధ్యక్షురాలు రాజేశ్వరి తాలూకాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో ముగ్గులపోటీ

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**

పట్టణంలోని గీతాంజలి హైస్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మదర్స్‌కు ముగ్గుపోటీ నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముగ్గుల పోటీ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కుంజ శ్రీలేఖ, మొదటి బహుమతి, తవడబోయిన కవిత, రెండవ బహుమతిని దుమ్మల హైమావతి, మూడవ బహుమతిని గెల్బు కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణంలో భోగి మంటలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పండగల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, ఇంచార్జి రాధా, పూర్ణచందర్, పవన్, రాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

## మిర్చి పంట క్షేత్రాలను పరిశీలించిన అధికారులు



**నెక్కొండ, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని అలంకానిపేట గ్రామంలో సముద్రాల శంకర్ మిర్చి తోటని వ్యవసాయ ఉద్యాన, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి రఘునందన్‌రావు ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటి శాస్త్రవేత్త సంయుక్త బృందము వరంగల్ జిల్లాలోని మిర్చి పంటలను పరిశీలించడం జరిగింది. రైతుల నుండి వివరాలను సేకరించి వారికి వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేడీఏ టి.సుజాత, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.జె రెహమాన్, హార్టికల్చర్ డిప్యూటి డైరెక్టర్ సిఎస్.వి.మధుసూదన్, మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్. శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రసాద్‌రావు, ఎన్ఎఫ్ఎస్ఎం జిల్లా కన్సల్టెంట్ సారంగం, ఉద్యానవన శాఖ అధికారులు శంకర్, జ్యోతి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని స్థానిక సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి, మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తొగర్రాయి, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్‌ను సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి మల్లయ్య, ఉపాధ్యాయులు వద్దెపెల్లి పద్మశ్రీ, ఈదుల వీరస్వామి, ఒడెల నీరజ, విష్ణువర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నటుడు కుమార్ యాదవ్‌కు సన్మానం

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**



పట్టణంలోని కాకతీయ జూనియర్ కాలేజీలో సినీనటుడు కుమార్ యాదవ్‌ను సన్మానించారు. నర్సంపేట ప్రాంతానికి చెందిన కుమార్‌యాదవ్ ఇటీవల విడుదలైన షాన్ సినిమా హీరోగా, దర్శకుడిగా వెండితెరపై రాణించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. మనకు నచ్చిన రంగంలో కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు తప్పకుండా వస్తుందని నటుడు కుమార్ అన్నారు.

# కోలిండియా పోటీలను సక్సెస్ చేయాలి

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త



కోలిండియా స్థాయి హాకీ పోటీలకు భూపాలపల్లి ఏరియా ఆతిథ్యం ఇస్తున్న క్రమంలో సక్సెస్ చేయాలని, ఇందుకోసం తగు ఏర్పాట్లు చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థానిక జీఎం కార్యాలయంలో గురువారం అన్ని విభాగాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కోలిండియా లెవల్ ఇంటర్ హాకీ టోర్నమెంట్స్ నిర్వహణ బాధ్యతను యాజమాన్యం భూపాలపల్లి ఏరియాకు ఇచ్చినందున ఎటువంటి లోటు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోటీలకు వచ్చే క్రీడాకారులకు వసతి, తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఏరియా అధికారులు జోతి, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్, కుమారస్వామి, డాక్టర్ పద్మజ, అజ్మీర తుకారాం, సిహెచ్ రాజగోపాల్, బి కృష్ణప్రసాద్, బాలరాజు, శ్రీనివాస్, జి రాజు, క్రాంతికుమార్, బి శ్యాంకుమార్, డి సంజీవరావు, ఉపేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త



ఆలిండియా మైన్స్ రెస్క్యూ కాంపిటేషన్‌లో బెస్ట్ అవార్డు పొందిన ఊరుగొండ రఘును తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. 52వ ఆలిండియా మైన్స్ రెస్క్యూ కాంపిటేషన్‌లో భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనికి చెందిన ఊరుగొండ రఘు బెస్ట్ మెంబర్ అవార్డు సాధించారు. ఈ సందర్భంగా గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల రాజారవితేజ, ప్రకాష్‌లు ప్రశంస పత్రం, మెమొంటో ఇచ్చి గౌరవించారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త

తెలంగాణలోని ఆదర్శ పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. 2024=25 విద్యా సంవత్సరం కోసం ఆరవ తరగతి, 7,8,9,10వ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం అడ్మిషన్ పరీక్ష ఏప్రిల్ 7న నిర్వహించటం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకు నేందుకు జనవరి 12 నుండి ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించటం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, వికలాంగులకు రూ. 125, ఓసీ విద్యార్థులకు రూ. 200 ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు.

## ఎస్ఆర్ డిజి పాఠశాలలో ముందస్తు సంబరాలు

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంబరాలు ముందస్తుగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా రంగవల్లి పోటీలను ఉత్సాహంగా జరుపుకున్నారు. హరిదాసులు, గంగిరెద్దులు, కోడిపందాలు, చెరకు గడలు, కొత్తధాన్యంతో భోగం వండి ప్రసాదంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ వివరించారు. సంక్రాంతి పండుగ మూడు రోజుల పాటు నిర్వహించుకుంటారని అన్నారు. అనంతరం రంగవల్లిలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.

## రిటైర్డ్ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త



తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్యాలండర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ భవేశమిశ్రా, ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య, నాయకులు గాదం పోచయ్య, బండి రాజమొగిలి పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త

సింగరేణిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. నెలరోజుల పాటు పనిచేసిన కార్మికులకు గతంలో ప్రతినెల 10వ తారికున వేతనాలు చెల్లించగా గత కొంత కాలంగా వేతనాలు ఇవ్వటం జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏరియాలోని కేటికే ఓసీపీలో ప్రవేట్ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న కార్మికులకు గత కొంత కాలంగా 15, 16 తారీకులలో వేతనాలు ఇస్తున్నారని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడతున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల 10న ఈఎంఐలు, చీటీలు, నిత్యావసర సరుకుల కోసం డబ్బులు అవసరం ఉంటాయని 10న వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.

## క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త

పిఆర్‌టియు టిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన సంవత్సర డైరీ, క్యాలండర్‌ను భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా బాధ్యులు రేగూరి సుభాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మండల రవీందర్‌రెడ్డి, కుసుమ క్రిష్ణమోహన్, సందేశ్రీ బాబురావు, జిల్లా బాధ్యులు తంగేళ్ల రాజిరెడ్డి, తౌటం స్వామి, మండల బాధ్యులు బండి రాజ్‌కుమార్, హరిప్రసాద్, నాగరాజు, చంద్రయ్య, ఎండి హకీం, సునిల్, రవీందర్, రమేష్, రామన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా

గార్ల, జనవరి11 ప్రభాతవార్త:



కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాల అభ్యున్న తియే లక్ష్యంగా పనిచేస్తుందని ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసిలతో కలిసి అర్హులైన 13మందికి చెక్కులను పంపిణి చేశారు. గతప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం పనిచేయలేదని ప్రతిది కమీషన్‌ల కోసం పనిచేసి ప్రజలను మోసం చేసిందనది ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ పథకాలలో రెండు గ్యారంటీ పథకాలను మొదట్లోనే, గ్రామపంచాయితీల గ్రామసభలలో నాలుగు గ్యారంటీ పథకాలను అమలు చేసి మాటనిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమన్నారు. ప్రజాపాలనలో అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలని అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందేలా సమగ్రంగా పనిచేయాలని సూచించారు. మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శేరిపురం ఎంపిటిసి బట్టు నాగరాజు, కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, తహశీల్దార్ స్వాతిబిందు, ఎంపిడిఓ రవీందర్, పార్టీ ఎస్సిసెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్, యూత్ కాంగ్రేస్ జిల్లా, మండల నాయకులు, మండల సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, జనవరి11, ప్రభాతవార్త



ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రఘుపతిరెడ్డి కోరారు. గురువారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో యూనియన్ నూతన సంవత్సర క్యాలండర్‌ను గండ్ర సత్యనారాయణరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానంను రద్దు చేసి ఓపీఎస్ విధానంను అమలు చేయాలని, పిఆర్‌సి నివేదికను త్వరగా ఇప్పించాలని, 317 జీవో ప్రకారం తలెత్తిన సమస్యలను పరిష్కారం చేయాలని, పెండింగ్‌లో గల డీఏ ఇప్పించాలని, పెండింగ్ బిల్లులను ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులను ఇప్పించాలని, బడులలో పారిశుద్ధ్య కార్మికుల నియామకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్, నాయకులు వీరన్న, సూర్యకిరణ్, కొత్త కుమారస్వామి, వేణు, ఇసాక్‌అలీ, రమేష్, కన్నయ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న శంకర్‌నాయక్‌పై విచారణ జరిపించాలి

## -పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు-గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

-సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య
మహబూబాబాద్

నెహ్రూసెంటర్,జనవరి11,ప్రభాతవార్త




మహబూబాబాద్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ భూకబ్జాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానికపార్టీ కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు స్పందిస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేసి నివేదికలు కలెక్టర్‌కు పంపిస్తామని అన్నారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుంకరి వీరయ్యతో కలసి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనుక పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చేంత వరకు సిపిఎం పోరాడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో అధికారులు కుమ్మక్కై అట్టి భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆ భూమిని తక్షణమే ప్రభుత్వం పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా గుడిసెవాసులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. మున్సిపాలిటీలో 255/1, 287, 551 సర్వే నెంబర్ గల భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ రాకముందు మానుకోటలో 5వేల ఏకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని అందులో 400,500 ఏకరాల్లో పేదలకు భూములు పంచి ఇవ్వగా మిగిలిన భూములను ఈ పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూమాఫియాదారులు అధికారులతో కుమ్మక్కై ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నిర్బంధ నిరంకుశ పాలనకు విసిగి వేసారిన ప్రజలు గత్యంతరం లేక ఆ పార్టీని ఓడించి ఇంటికి పంపించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అలువాల వీరయ్య, శ్రీనివాస్, రాజమౌళి, మహేష్, రామ్మూర్తి, ఉపేందర్, సైదులు, యాకయ్య, రాజు, భాగ్యమ్మ, నాగన్న, శ్రీనివాస్, వెంకనన, లక్ష్మణ్, వెంకన్న, శ్రీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## చలో పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలి



మరిపెడ,జనవరి11,ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జనవరి 12న ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దబోయిన వీరబాబు విద్యార్థి నాయకులను కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఠాగూర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ బాలికల కమిటీ సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ ఇప్పటి వరకు రాలేదన్నారు. నూతన యూనివర్సిటీలు తీసుకొస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్ల ముందు హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణ రాష్ట్రానికి ఇస్తామని హామీ ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు అమలుకు నోచుకోని దుస్థితి నెలకొందని అన్నారు. నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్లమెంట్ ముట్టడిలో విద్యార్థిని విద్యార్థులంతా అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని నాయకురాళ్లు స్వాతి, స్వప్న, శ్రావణి, మహేశ్వరి, మమత, ప్రియాంక, స్పందన, సంధ్య, ప్రియదర్శిని, లక్ష్మి, హారిక, ఉమ పాల్గొన్నారు.

## పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా ఉండాలి



కురవి,జనవరి11,ప్రభాతవార్త

పేదల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా నిలువాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం మండలకేంద్రంలోని దూదికట్ల సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో పేదలకు అందేవిధంగా కార్యకర్తలు చురుకుగా పనిచేసి పార్టీ విస్తరణకు తోడ్పడాలని కోరారు. కేంద్రంలో పాలన చేస్తున్న బిజెపి భక్తిని, మతాన్ని కలగలిపి రామ మందిరం పేర అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా నిరుద్యోగం దేశంలో పెరిగిపోయిందని విమర్శించారు. ప్రపంచంలో దేశం ఆకలి సూచిలో 132వ స్థానాన్ని ఆక్రమించిందని, 67శాతం సంపద కేవలం ఒక శాతం కుబేరుల చేతిలోకి పోతుందని ఇలాంటి కార్పోరేట్ అనుకూల బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి పంపించాలని అన్నారు. అనంతరం పార్టీ సభ్యత్వాన్ని నాయకులకు అందజేశారు. పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా పార్టీ విరోచిత పోరాటాలను ఘనంగా ప్రచారం నిర్వహించి పార్టీ సభ్యత్వాన్ని మరింత పెంచడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలపార్టీ కార్యదర్శి కరణం రాజన్న, నెల్లూరు నాగేశ్వర్‌రావు, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, తురక రమేష్, రవి, దూదికట్ల సారయ్య, కొణతం సత్యం, నాగేశ్వర్‌రావు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కురవి పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జెడి

కురవి,జనవరి11,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆర్‌జెడి సత్యనారాయణరెడ్డి సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు జరుగుతున్న ఉన్నతి కార్యక్రమం, డైరీలు, రికార్డులు, బెస్ట్‌లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదొవ తరగతి గదికి వెళ్లి విద్యార్థుల మార్కుల రిజిస్టర్‌లను పరిశీలించారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులతో సమీక్షించి ప్రతి యూనిట్‌పై రివ్యూబోధన, స్లిప్‌టెస్టులు నిర్వహించిన వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని ఆదేశించారు. పాఠశాల హెచ్.ఎం ఎం.డి వహిద్ ఉన్నతాధికారుల సూచనలు పాటించి వందశాతం ఉత్తీర్ణత కొరకు కృషిచేయడానికై ఉపాధ్యాయులకు సూచనలు చేసినట్లు తెలిపారు.

## సామరస్యానికి ప్రతీక సంక్రాంతి పండుగ



మహబూబాబాద్‌రూరల్,జనవరి11,ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని అమనగల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుండి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుందని చేతికి వచ్చిన పంటను చూసిన రైతులు ఆనందంతో చిరునవ్వులు చిందిస్తారన్నారు. పండుగ సమయంలో చేసే వంటకాల్లో అనేక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయుని సిద్దోజు కవిత, దేశబోయిన వెంకన్న, జనార్ధన్, శశిధర్, బాలాజీ, యుగందర్, రామాచారి, అరుణ, ఐమ, షమీం తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

గార్ల, జనవరి11 (ప్రభాతవార్త):



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వేటవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు, పురోహితుడు రామాయణం మధుస్వామి కుటుంబాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరంకనకయ్య గురువారం పరామర్శించారు. అర్చకుడి దశదినకర్మలలో భాగంగా సొంతనివాసంలో జడ్పీటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు,లతో కలిసి సందర్శించి ఈసందర్భంగా అర్చకులు మధు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడొద్దని మనోధైర్యం అందించి తమప్రగాఢ సానుభూతి సంతాపాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరరావు, పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, యాకూబ్‌పాషా, ఎంపిటిసీలు మాళోత్ వెంకట్‌లాల్, భట్టు నాగరాజు, ఎస్సిసెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్, ఎస్టిసెల్ నాయకులు గుగులోత్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులున్నారు.

## రాయితీ చలాన్‌ల గడువు పొడిగింపు

మరిపెడ,జనవరి11,ప్రభాతవార్త



రాయితీ చలాన్‌ల చెల్లింపుకు గడువు ఈ నెల 10న ముగిసినందున ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి జనవరి నెలాఖరు వరకు పొడిగించినట్లు మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు, ఆటోలకు 80శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, ఇతర వాహనాలకు 60శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందన్నారు. మీ వాహనాల మీదగాని, మీకు తెలిసిన వారి వాహనాల మీద గాని చలాన్‌లు ఉంటే వెంటనే కట్టించాలని సూచించారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట రెండవ ఎస్సై మౌలాన ఉన్నారు.

## మైనార్టీ అధికారిని ప్రశ్నించిన ముస్లిం జెఎసి నాయకులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,
జనవరి11,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా మైనార్టీ శాఖలో ఇటీవల జరిగిన ఉద్యోగ నియామకాల్లో వచ్చిన ఆరోపణలపై గురు వారం ముస్లిం జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్ ప్రశ్నించారు. మైనార్టీ హాస్టల్లో ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టి అర్హులకు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఇలాంటి అవకతవకలు జరుగకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ముస్లిం జెఎసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి మహమూద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.డి జహీరుద్దీన్, పట్టణ కార్యవర్గ సభ్యులు మహ్మద్ అలీం తదితరులు పాల్గొన్నారు.

## డిస్కౌంట్ ఛలానాల చెల్లింపు ఈనెల31 వరకు పొడిగింపు

గార్ల, జనవరి11 (ప్రభాతవార్త):

పెండింగ్ ట్రాఫిక్ చలానాలను చెల్లించుటకు ప్రభుత్వం ఈనెల31 వరకు పొడిగించినట్లు ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ పేర్కొన్నారు. పెండింగ్ చలానాలను చెల్లించుటకు మొదట ఇచ్చిన గడువు ఈనెల10వ తేదివరకు ముగిసిందని, చెల్లించాల్సిన తమవాహనాల ట్రాఫిక్ పెండింగ్ చలానాలను ఈనెల31 వరకు చెల్లించాలని సూచించారు.

# పెండింగ్ పనుల బిల్లులను సిఎం దృష్టికి తీసుకెళ్తా

**అక్రమ ఇసుక రవాణాపై అధికారులు నిఘా ఉంచాలి**

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



నర్సింహులపేట,జనవరి 11, ప్రభాతవార్త

గత పదేండ్లుగా అధికారులు ఇక్కడే పనిచేస్తున్నారని,కానీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారం చూపలేదని రాష్ట్రప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అధికారులపై మండిపడ్డారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మొదటగా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ మండలంలో ఎంతమంది రైతులు ఉన్నారు.ఎంత సాగు చేస్తున్నారు అనే వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు.సాగునీటి అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ....ఈ నెల 8నుండి కాలువల ద్వార మార్చి చివరి వరకు సాగు నీరు అందిస్తున్నామని,మండలంలోని కొమ్ములవంచ ఆయకట్టు మరమత్తుకు నివేదికలను ఉన్నతాధికారులకు పంపించామని తెలుపగా ఎమ్మెల్యే కలుగచేసుకుని చిన్నచిన్న మరమత్తులకు తన సొంత నిధులు సిడిఎఫ్‌నుండి ఇస్తామన్నారు.మండలంలో అక్రమంగా సాగుతున్న ఇసుక రవాణాపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిరోదించాలని సూచించారు. పార్టీలకతీతంగా అభివృద్ది పనులు చేసుకోవాలన్నారు. కాగ సమావేశంలో తమకు రావల్సిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కోరడంతో తాము ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్తామని హామీ ఇచ్చారు. అధికారులు ,ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేసి మండలాన్ని అభివృద్ది పథంలో ముందుకు నడిపించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు వివిద ఉపాధ్యాయ సంఘాలు, ఏఎన్ఎంలు, ఆశాలు,కెవిపిఎస్ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు పుష్ప గుచ్చాలను అందచేసి, శాలువాలతో సన్మానించారు. జడ్పిటీసి సభ్యురాలు భూక్య సంగీత, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, ఎంపిడిఓ భారతి,ఎంపిఓ సోంలాల్, వివిద శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

నెల్లికుదురు,జనవరి 11, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని ఆ సంఘం మండల అధ్యక్షులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో టిఎస్‌పిఆర్‌టియు 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి లక్ష్మన్‌తోపాటు జిల్లా బాధ్యులు,మండల బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఉపాధ్యాయుల సమస్యలు అనునిత్యం గుర్తిస్తు ఎప్పటికప్పుడు సమస్యల సాధనకోసం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం బాధ్యులు రంజాన్, సాయిప్రతాప్, జనార్ధన్,రజనికాంత్,కోశాధికారి సంతోష్,మహిళా కార్యదర్శి ధనలక్ష్మి సిఆర్‌పిలు బైరు కవిత,జంపాల కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలేండర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,జనవరి 11, ప్రభాతవార్త




మండలంలోని జడ్పిహెచ్ఎస్ మేచరాజుపల్లి గ్రామంలో గురువారం నోడల్ అధికారి,కాంప్లెక్సు ఎచ్ఎం జిన్నారపు మంగతాయి చేతుల మీదుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర (ఆర్‌యుపిపి..టిఎస్) కాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి రమేష్‌తో కలిసి మాట్లాడుతూ....గత కొన్ని సంవత్సరాలుగా పండితులకు ఉన్నత పాఠశాలల్లో వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు.సర్వీస్‌లో గత 20 సంవత్సరాలుగా ఒక్క ప్రమోషన్ ఇవ్వకుండానే పదవి విరమణ చేయాల్సి వస్తుందన్నారు.గత ప్రభుత్వం ఎన్ని జిఓలు తీసుకొచ్చినా పండితులకు న్యాయం జరుగలేదన్నారు.తమకు న్యాయం జరిగే విధంగా పండిత వ్యవస్థను రద్దుచేసి పదొన్నతి కల్పించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొబ్బిలి శశికుమార్,ఎండి చాంద్,చాగంటి స్వామి, గుర్రాల వెంకటేశ్వర్లు,పాట్ల కరుణాకర్,కంజర్ల సంపత్, హరిసింగ్,గాంధారి,సింహాద్రి,గోనే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 317 జిఓను రద్దుచేయాలని ఎమ్మెల్యేకు వినతి

నర్సింహులపేట,జనవరి 11, ప్రభాతవార్త

317 జిఓను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ పిఆర్‌టియుటిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్‌కు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్,ప్రధాన కార్యదర్శి సంజీవ, సభ్యులు కరుణాకర్ రెడ్డి, ఉపేందర్, రఘు,శ్రీను, నరసింహులు, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాలి

తొర్రూరు,జనవరి 11,ప్రభాతవార్త



విద్యార్థుల్లో సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ అన్నారు.మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సంస్కృతి,సంప్రదాయాలను పెంపొంది చడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఒక మంచి స్నేహపూర్వక వాతావరణం అలవాటు చేసుకునే విధంగా,పోటీతత్వాన్ని పెంపొందించు కునే విధంగా ఈ పోటీలు ఉపయోగపడతాయని గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం హరికృష్ణ చారి, వెంకన్న, శ్రీనివాసచారి, రత్నశేఖర్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సుగుణమ్మ, వామలత, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముగ్గుల పోటీలు

పెద్దవంగర,జనవరి11,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు స్వంత డబ్బులతో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించి మంచిగా వేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుదారపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలింగం, అంజయ్య, యాకన్న, కరుణ, సువర్ణ, హైమ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తండాను గత ప్రభుత్వం పట్టించుకోలేదు

నెల్లికుదురు, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలోని వావిలాల శివారు బోటిమీది తండాను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,దీనితో అభివృద్దికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ బోటిమీది తండ గ్రామశాఖ అధ్యక్షులు,ఎల్ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు జాటోతు వీరన్న నాయక్ అన్నారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ....గత ప్రభుత్వం తండాలో ఉండటానికి ఇండ్లు కూడ కట్టివ్వలేదన్నారు.దీనితో పేదరికంలో ఉన్న తండావాసులు పేదరికంలోనే ఉండిపోతున్నారన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున తండాలోని ప్రతి పేదవారికి కనీసం ఉండటానికి ఇందిరమ్మ ఇల్లుతో పేదవాని కలనెర వేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

తొర్రూరు,జనవరి 11,ప్రభాతవార్త

పట్టణంలోని సిద్దార్థ హై స్కూల్ లో గురువారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.హరిదాసు,గంగిరెద్దుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ తెలుగా ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందని,పంటలు చేతికి వచ్చే సమయంలో జరుపుకునే ఈ పండుగ ప్రజల్లో సంతోషాన్ని ఇస్తుందన్నారు. మరుగున పడుతున్న సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలపై విద్యార్థులకు అగాహన కల్పించాలన్నారు.పండుగలు చరిత్రకు తార్కాణాలని తెలిపారు. పాఠశాల బోధన,బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు పండ్లు పంపిణీ



గూడూరు, జనవరి, ప్రభాతవార్త
మండలంలోని దామరవంచ గ్రామంలో యూత్‌కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ససప సుదర్శన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పండ్లు పంపిణీ చేసారు. ఈమేరకు గురువారం ఆ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెదిన గర్భిణీలను హాజరు పరచి పోష కాహారం ప్రాధాన్యతను వారికి వివరించారు. ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి, పుట్టిన బిడ్డ ఆరోగ్యకరంగా ఉండడానికి గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా పలు రకాల పండ్లను గర్భిణీలకు పంపిణీ చేసి వారికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమావతి, ఎఎన్ఎం సరోజన, రమ, కాంగ్రెస్ నాయకులు గడిల రమేష్, బంగారి సుధాకర్, పబ్బోజు రాజు, దారం జానీ, గాదె నర్సింహారెడ్డి, షెక్ యాకుబ్‌పాషా, తీగల రవి, ఊకే మునీందర్, దారం మునీందర్, బంగారు శ్రీపాలు, ఈసం హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయసాగుపై విద్యార్థులకు అవగాహన

గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వ్యవసాయ సాగుపై బాల్యం నుండే ఒక అవగాహన ఉండాలన్న లక్ష్యంతో మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గోపినాథ్ ప్రయోగాత్మకంగా విద్యార్థులకు విద్యాబోధన చేపట్టారు. ఈమేరకు గురువారం ఆ పాఠశాల విద్యార్థులను పొలాల వద్దకు తీసుకువెళ్లి రైతులు వ్యవసాయాన్ని ఎలా సాగు చేస్తారో ప్రత్యక్షంగా చూపించారు. వరి



నాటు వేస్తున్న దాని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గోపినాథ్ మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు దేశానికి అన్నం పెట్టే రైతన్న గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మలచుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు దిద్దుకునేందుకు విద్యార్థులకు ఇలాంటి ప్రయోగాత్మక విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతు పడే కష్టాలు పిల్లలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు గోపినాథ్‌ను అభినందించారు.

## అంగన్వాడీ టీచర్లకు సన్మానం



గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త
చదువుల తల్లి సావిత్రాబాయిపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పలువురు అంగన్వాడీ టీచర్లను బామ్‌సెఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రాజెక్టు సమావేశంలో సావిత్రి భాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విధినిర్వహణలో అంకితభావం ప్రదర్శిస్తున్న పలువురు అంగన్వాడీ టీచర్లను బామ్‌సెఫ్ ప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, బామ్‌సెఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్, సిడిపిఒ నీలోఫర్‌అజ్మీ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# పద్మశాలి వ్యాపారవేత్త రామ శ్రీనివాస్ కు ఘన నివాళి



కొత్తగూడ జనవరి 11 ప్రభాతవార్త
ప్రముఖ పారిశ్రామికవేత్త, మొఖ్లారామం ఫౌండేషన్, అమ్మఒడి స్వచ్ఛంద సేవా సంస్థ, వరల్డ్ పద్మశాలిక్లబ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామ శ్రీనివాస్ మృతి చెందడంతో కొత్తగూడ పద్మశాలి కుల బాంధవులు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుసుమ రాజన్‌బాబు,మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు సామల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి శ్రీనివాస్, కోశాధికారి దేవులపల్లి రాజు, ఉపాధ్యక్షులు సామల రమేష్,సాదుల సాంబయ్య, దేవులపల్లి వెంకట్రాములు,తాటి శ్రీనివాస్, సలహాదారులు కోడెం మహేందర్, దేవులపల్లి రాజేశ్వర్, తుల వెంకటనారాయణ, గడ్డం రాజు,వల్లాదాసు వెంకటనారాయణ,శ్రీనివాస్, సాంబశివుడు,వెల్లండి వేణు, కుసుమ రాజేశ్వరి, దేవులపల్లి అరుణ, పంచాక్షరి, తుల భవాని, దేవులపల్లి హేమలత,మౌనిక, అంజలి,పేరాల రాజమణి, గడ్డం రమ, తదితరులు పాల్గొన్నారు.

## బడి మానేసి ఇంటి వద్ద ఉన్న విద్యార్థినినీ గుర్తించి బడిలో చేర్పించిన సిఆర్‌పిలు



కొత్తగూడ జనవరి 11 ప్రభాతవార్త
బడి బయట పిల్లల సర్వే(ఓ.ఎస్‌సి) కార్యక్రమంలో భాగంగా సీఆర్‌పి ఉపేందర్ ఆధ్వర్యంలో బత్తులపల్లి కాంప్లెక్స్ పరిధిలోని గ్రామల లో చేపట్టిన సర్వేలో కార్లాయి గ్రామానికి చెందిన పొడుగు ఉదయ్‌శ్రీ బడి మానేసి ఇంటి వద్ద ఉంటున్నట్లు గుర్తించి అమ్మాయిని పోలారం కస్తూర్బా పాఠశాలలో హెచ్ఎం సౌమ్య కు తెలిపి ఆరవ తరగతిలో చేర్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సిబ్బంది గిరిబాబు పాల్గొన్నారు.

# వాహనాల వేలం ద్వారా రూ.17 లక్షలు

గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త
గూడూరులోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఉన్న వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.17 లక్షల ఆదాయం సమకూరింది. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేసిన పలు వాహనాలను గురువారం బహిరంగ వేలం వేసారు. ముందుగా ప్రకటించిన విధంగా ఎక్సైజ్ అధికారులు గురువారం ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ప్రక్రియ నిర్వహించగా వివిధ



ప్రాంతాల నుండి వాహనాలను వేలంలో దక్కించుకునేందుకు పలువురు హాజరయ్యారు. ఈ మేరకు ఎక్సైజ్ సిఐ భిక్షపతి వేలం వివరాలను మీడియాకు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల వేలం నిర్వహించడం జరిగిందిని, మొత్తం 40 వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 27 వాహనాలు మాత్రమే వేలంలో అమ్ముడుపోయినట్లు తెలిపారు. వీటి ద్వారా జిఎస్‌టితో కలుపుకొని ప్రభుత్వానికి రూ.17.06 లక్షలు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతి నిర్మాణ ప్రధాత ఉపాధ్యాయుడు

కేసముద్రంరూరల్,జనవరి11,ప్రభాతవార్త
మండలంలోని కల్వల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుగా కె.హరిణి, డిఈవోగా ఎన్.మహేష్, ఎంఈవోగా బి.శ్రీహర్షినిలు వ్యవహరించగా 25మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బందారు నరేందర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును, భావితరాలకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని అటువంటి ఉన్నతమైన వృత్తిని చేపట్టడం ఆనందదాయకం అన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పనిచేయడం వల్ల ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం, వృత్తిలో ఉన్న ఇబ్బందులను అర్థంచేసుకొని పాఠశాలలో క్రమశిక్షణతో మెలిగేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ ఏకాంబరం, ఉపాధ్యాయబృందం చీకటి వెంకటరామనర్సయ్య, తండ సదానందం, రోజారాణి, భిక్షపతి, రత్నమాల, రాజేంద్రచారి, బాలశౌరిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాము, బలరాం, జ్యోతి, లక్ష్మినారాయణ, మాధవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ అధ్యక్షుడికి ఘనసన్మానం



కొత్తగూడ జనవరి 11 ప్రభాతవార్త
మండలంలోని వేలుబెల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెచ్ఎం దివ్య అధ్యక్షతన టీఎస్ టీడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షులుగా ఆదే గ్రామానికి చెందినవాడు అయినందున వజ్జ సురేందర్ ఎన్నిక కావడంతో దంపతులు వజ్జ సురేందర్ సర్పంచ్ వెంకటలక్ష్మ కు శాలువ కప్పి పూలబొకేలు ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి దివ్య, ఎస్ఎంసి చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు జయసుధ, రాంచందర్, కృష్ణమూర్తి, ప్రమీల, సతీష్ కుమార్ గ్రామస్తులు వెంటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

కేసముద్రం రూరల్,జనవరి11,ప్రభాతవార్త
ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తాళ్లపూసపల్లి స్కూల్‌కాంప్లెక్స్ హెచ్.ఎం కోట కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమంపై సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తొలిమెట్టును సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో గ్రంథాలయ నిర్వహణలో అలసత్వం వహించరాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్, సిఆర్‌పి నేరెళ్ల పద్మతో పాటు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,జనవరి11,ప్రభాతవార్త*

వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని యువతరం ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ కోరారు. గురువారం ఐడిఓసిలో బడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఉయ్యాలవాడ నర్సింహారెడ్డికి అనురునిగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలందరి సహకారం అవసరం అన్నారు. సంకల్ప బలంతో ముందడుగు వేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తానని మహనీయుల ఆశయాలకు కట్టుబడి పనిచేస్తానన్నారు. ప్రభుత్వం అధికారికంగా



జయంతి ఉత్సవాలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. కులసంఘాలకు విజ్ఞప్తి చేస్తూ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ఉన్నతంగా రాణించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంజే హన్మంతు, జిల్లా అధ్యక్షుడు సంపంగి రామచంద్రు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లపు రామదాసు, తమ్మిశెట్టి రామదాసు, శివరాత్రి సంపత్, దర్గయ్య, చిరంజీవి, ఉప్పలయ్య, రవి, మల్లేష్, శ్రీనివాస్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఏసీబీకి అడ్డంగా దొరికిన డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ ప్రశాంత్, సీనియర్ అసిస్టెంట్ అజార్

*మొదటి పేజి తరువాయి :*

స్రవంతి అనే ఫార్మాసిస్టు 2021 సంవత్సరం నుంచి జనగామ మండలం ఓబు లేకేశ్వా పూర్ గ్రామంలోని పీహెచ్‌సీలో ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తుందని, అక్టోబరు 2023లో స్రవంతి ఫార్మాసిస్ట్ పోస్టుకు రెగ్యులర్‌గా ఉద్యోగం వచ్చిందని తెలిపారు. కాగా, డిప్యూటేషన్‌పై రఘు



Press Note No. 07 Date: 11.01.2024

DISTRICT MEDICAL & HEALTH OFFICER, JANGAON AND JUNIOR ASSISTANT, O/O THE DISTRICT MEDICAL & HEALTH OFFICER, JANGAON IN ACB NET.

On 11.01.2024 at about 16:20 hrs the AO-1 Dr. Shepuri Prashanth, District Medical & Health Officer, Jangaon was caught by ACB, Warangal Unit when he demanded and accepted the bribe amount of Rs 50,000/- through AO-2 Sri Mohd Azhar, Junior Assistant, O/o the District Medical & Health Officer, Jangaon from the complainant Ms Kamuni Sravanthi, ... Pharmacist (Outsourcing), Obulakeshavapur PHC center OD to Raghunathpalli PHC centre for doing official favour i.e., "to issue regular posting order to the complainant adjusting her as a Pharmacist from Obulakeshavapur PHC center to Raghunathpalli PHC center, and to process the pending salary bills of the complainant from September, 2023 onwards". The Accused Officers thereby performed their public duty improperly and dishonestly.

The bribe amount was recovered at the instance of AO-2 from the right side upper drawer of office table in the office cabin of Dy.DM&HO, Jangaon.

నాథపల్లి పీహెచ్‌సీకి పంపించారు. వారం రోజుల తరువాత స్రవంతిని ఉద్యోగం నుంచి తొలగించడంతో ఈవిషయం గురించి డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయానికి వచ్చి డీఎం అండ్ హెచ్‌వోను కలిసి ఎందుకు ఉద్యోగం నుంచి తొలగించారని అడగడంతో రెగ్యులర్ వారు వచ్చారని అందుకే తొలగించనట్లు తెలిపారన్నారు. కాగా, రూ.1లక్ష లంచం ఇస్తే గడిచిన రెండునెలల వేతనంతోపాటు తిరిగి ఉద్యోగం ఇస్తామని చెప్పడంతో స్రవంతి మొదటగా వారం రోజుల క్రితం రూ.50వేలు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన రూ.50వేలకు స్రవంతిపై తీవ్రంగా ఒత్తిడి తీసుకరావడంతో ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. దీంతో ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా స్రవంతి సదరు అధికారులకు డబ్బు ముట్టచెప్పడంతో



ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎస్.ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ మహ్మద్ అజార్‌లను అదుపులోకి తీసుకుని తరలించినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే చట్టప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని వారు ఈసందర్భంగా తెలియ చేశారు.

# సానిటేషన్ పనులు తనిఖీచేసిన అదనపు కలెక్టర్

**- పన్నులు సకాలంలో వసూలుకు చర్యలు తీసుకోవాలి**

**-అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్**

*జనగామ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని పలు వార్డులలో నిర్వహిస్తున్న సానిటేషన్ పనులను అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం జనగామ మున్సిపల్ పరిధిలోని 17,18,19,26,28వార్డులలో నిర్వహిస్తున్న సానిటేషన్ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున, ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళితో కలిసి అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ వార్డులలో సందర్శించి కాలనీవాసులను పారిశుధ్య పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధులకు సమాయానికి హాజరు కావాలని, చెత్తసేకరణలో తడి, పొడిచెత్తను వేర్వేరుగా చేయాలని సూచించారు. పారిశుధ్య పనులను పకడ్బంధీగా చేపట్టాలన్నారు. విధులు నిర్వహించు సిబ్బందితో చర్చించి దిశా నిర్దేశము చేశారు. వార్డులలో సానిటేషన్ పనులకు సంబంధించి ఫిర్యాదుల రిజిష్టర్‌ను తప్పని సరిగా నిర్వహించాలని



ఆయన ఆదేశించారు. అలాగే ఇంటిపన్నుల వసూళ్లలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగిన ప్రణాళికలను సిద్దం చేసుకోవాలన్నారు. వార్డులలో సానిటేషన్ పనులలో ప్రజలనుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆయన తెలిపారు. వార్డులలో పారిశుధ్య పనుల నిర్వహణను మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేస్తానని ఈసందర్భంగా అదనపు కలెక్టర్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట ఆయా మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# నిర్ణీత గడువులోగా సిఎంఆర్ రైస్ అందించాలి

*మొదటి పేజి తరువాయి :*

ఖరీఫ్, రబీ పంట ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి నిర్ణీత గడువులోగా సిఎంఆర్ రైస్ అందించ కపోతే చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ హెచ్చ రించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ రైస్ మిల్లుల వారిగా సమీక్షించగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని నిర్ణీత వ్యవదిలోగా నిర్ధేశించినట్లు ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి రైస్‌గా మార్చి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు రోజువారిగా లక్ష్యాలను ఇస్తూ నివేదిక ఇవ్వాలన్నారు. అదేవిధంగా మిల్లర్స్ ధాన్యం మర పట్టించడం విషయంలో అలసత్వం వహించకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారి లక్ష్యాలను సాధించా లన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సివిల్‌సప్లై మేనేజర్ కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, రైస్‌మిల్లర్స్ పాల్గొన్నారు.

# సీసీఐ కేంద్రాలకు చేరుతున్న పత్తి

**-బాలురు తీరిన వాహనాలు**

**-రైతులకు తప్పని పడిగాపులు**

*పరకాల- ప్రభాతవార్త*



పరకాల పట్టణ శివారులోని మూడు జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ఎదుట గురువారం పత్తితో వచ్చిన వాహనాలు బారులు తీరాయి. సుమారు అరికిలోమీటర్ దూరం వరకు హన్మకొండ- పరకాల రోడ్డు పక్కన పదుల సంఖ్యలో వాహనాలు నిలిచాయి. ట్రాక్టర్లు, ఆటోలు, బొలెరో వాహనాలను మాత్రమే అనుమతిస్తామని సీసీఐ అధికారులు చెప్పడంతో రైతులు పడిగాపులు కాల్సి వస్తుంది. మరోవైపు తేమ శాతంతో తమకు తగిన మద్దతు ధర లభించడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తమ పత్తి దిగుబడులను నిల్వ చేసుకొని దర పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారు. మరో వైపు అత్యవసరంగా డబ్బు అవసరమున్న రైతులు ప్రైవేటు వ్యాపారులకు పత్తిని విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో క్వింటాల్ పత్తికి రూ.6300 మాత్రమే చేతికందుతోందని రైతులు తెలిపారు. సిసిఐ మార్కెటింగ్ అధికారులు స్పందించి పత్తి విక్రయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

# ఎస్ఎంఆర్ హైస్కూల్లో కైట్ ఫెస్టివల్

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండ నక్కలగుట్టలోని ఎస్ఎంఆర్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు కైట్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కరస్పాండెంట్ మీనా ముక్తేశ్వర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పేరేంట్స్ కూడా పాల్గొన్నారు.



# ఎంపీ అభ్యర్థిగా బిక్షపతినాయక్‌కు ఛాన్స్?

*మొదటి పేజి తరువాయి :*

ఉద్యమ నాయకుడు బిక్షపతి నాయక్‌ని ఎంపీ అభ్యర్థిగా నిలిపేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక సమీకరణలు, అందరితో సత్సంబంధాలు ఉండడం కలిసి వచ్చే అంశంగా భాస్తున్నారు. ఈ మేరకు గురువారం మానుకోట ముఖ్యనేతలతో తెలంగాణ భవన్‌లో రివ్యూ నిర్వహించారు. ఈ సమీక్షలో మాహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిపై సుదీర్ఘంగా చర్చించారు.

**గ్రౌండ్ వర్క్..**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధితో రెండు లోక్‌సభ స్థానాలు ఉండగా వరంగల్ నియోజకవర్గం ఎస్సీలకు, మానుకోట నియోజవర్గం ఎస్టీలకు రిజర్వ్ చేయబడింది. ఈ రెండు స్థానాలను గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. వరంగల్ నుంచి పసునూరి దయాకర్, మానుకోట నుంచి మాలోతు కవిత విజయం సాధించింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలపై ఆచీతూచి అడుగులు వేస్తుంది. తిరిగి ఈ రెండు సిట్టింగ్ స్థానాలను కైసవం చేసుకునేందుకు అధిష్ఠానం ఇప్పటికే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసింది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్‌లు బీఆర్ఎస్ ఎంపీ టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్‌లపై వ్యతిరేకత ఏర్పడడంతో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితిలో లోక్‌సభలో ఎన్నికల్లో కొత్త అభ్యర్థులను ఎంపిక చేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గురువారం మహబూబాబాద్ లోక్‌సభ ఎన్నికలపై సుదీర్ఘ చర్చ నిర్వహించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.

**బిక్షపతి నాయక్‌పై మొగ్గు ?**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం వెలికట్టేకు చెందిన మాలోతు బిక్షపతి నాయక్ హనుమకొండ ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. వామపక్ష భవాలున్న బిక్షపతి ఒక వైపు ఉద్యోగం చేస్తూనే మరో వైపు సమాజ అభివృద్ధిలో, గిరిజనుల సమస్యల పరిష్కారంతో తన వంతు కృషి చేశారు. అలాగే తెలంగాణ జాతీపిత జయశంకర్, ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్‌రావు, ప్రజాకవి కాళోజీ నారాయణ లాంటి మహోన్నత వ్యక్తులతో కలిసి మలిదశ తెలంగాణ ఉద్యమంలో బిక్షపతి చురుకైన పాత్ర పోషించారు. అలాగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఆయన ఆలోచన మేరకు తెలంగాణ నూతన రాష్ట్రంలో ఇతోదిక సేవలందించిన బిక్షపతి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం, గిరిజన ఓటర్ల చైతన్య పరుచడం కోసం కృషి చేశారు. తన సామాజిక వర్గానికి చెందిన యువతను సంఘటిత పరిచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు అందరకీ అవగాహన కలిగేలా పలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి సఫలీకృతులయ్యారు. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో మంచి సంబందాలు ఉండడంతో పాటు మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేతోనూ బిక్షపతికి రాజకీయంగా సత్సంబంధాలున్నాయి. ఈ అంశాలు ఎంపీ అభ్యర్థిగా బిక్షపతి ఎంపికకు దోహదం చేస్తాయని వాదన వినిపిస్తోంది.